

రండి.. తాగిపోదురు..!

- పల్లె పల్లెలో బెల్టు షాపులు
- హోటళ్లు.. దుకాణాల్లో నిర్వహణ
- తాగేందుకు గ్లాసు.. టచ్చింగ్‌కు ఆవకాయ
- ఓ నాయకుడి కనుసన్నల్లో స్వేచ్ఛగా వ్యాపారం


ఓ గ్రామంలో నిర్వహిస్తున్న బెల్ట్ షాపు

పల్లెల్లో బెల్టు షాపులు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి. వైన్స్ షాపులను తలపించేలా ఒక్కో ఊరిలో రెండు, మూడు బెల్టు షాపులను నిర్వహిస్తున్నారు. వేకువజామున తెరిచి.. అర్ధరాత్రి వరకూ మద్యాన్ని అందుబాటులో ఉంచుతున్నారు. దీంతో మద్యం ప్రియులు తాగి ఊగుతున్నారు. మండలంలోని నాలుగు వైన్ షాపులకు ఓ నాయకుడు తన అనుచరుల చేత పెద్ద ఎత్తున దరఖాస్తులు చేయించాడు. కానీ వారికి లాటరీలో రెండు మాత్రమే వచ్చాయి. దీంతో తీవ్ర నిరాశకు గురయ్యారు. తాము ఆర్థికంగా నష్టపోయామని ఆ నాయకుడి వద్ద మొర పెట్టుకున్నారు. దీంతో ఆయన న్యాయం చేస్తామని అభయం ఇచ్చారు. పద్ధతి ప్రకారం దక్కిన వైన్ షాపులలో వ్యాపారం పెద్దగా జరగడం లేదు. దీంతో అదనపు ఆదాయం కోసం పల్లెలలో మద్యాన్ని 'అందుబాటు'లో ఉంచాలని నిర్ణయించారు. అలా.. బెల్టు షాపుల ఏర్పాటు దిశగా చర్యలు తీసుకున్నారు. ఈ క్రమంలో ఓ తండాలో బెల్టుషాపు నిర్వహణకు వేలం పాట నిర్వహించడం గమనార్హం. అమ్మవారి ఆలయ ప్రహరీ నిర్మాణం పేరిట నిర్వహించిన ఈ వేలంలో.. రూ.5 లక్షలకు పైగా పాడిన ఓ వ్యక్తి.. బెల్టుషాపును సొంతం చేసుకున్నాడు.

\- పామిడి, ఆంధ్రజ్యోతి

కొన్నచోటే తాగొచ్చు..

పల్లెల్లో బెల్టు షాపులను బస్టాప్, కిరాణం దుకాణాలు, హోటళ్లు.. ఇలా జనం ఎక్కువగా వచ్చే ప్రాంతాలలో ఏర్పాటు చేశారు. ప్రతి పల్లెలోనూ పోటా పోటీగా వీటిని నడుపుతున్నారు. మద్యం ప్రియుల నుంచి క్వార్టర్‌పై రూ.20-30 అదనంగా తీసుకుంటున్నారు. కొన్నచోటే తాగేందుకు గ్లాసులు, నీరు, టచ్చింగ్‌కు ఆవకాయ సమకూర్చి.. వాటికి అదనంగా వసూలు చేస్తున్నారు. ఒక్కొక్క బెల్ట్ షాపులో రోజుకు 30-50 బాటిళ్లను అమ్ముతున్నారు. మద్యం కోసం టౌన్‌కు వెళ్లే అవసరం లేకపోవడం, కాస్త ఎక్కువ ధరకు స్థానికంగానే మద్యం దొరుకుతుండటం, అక్కడే తాగేందుకు ఏర్పాట్లు ఉండటంతో బెల్టు షాపుల వద్దకు కష్టమర్లు ఎగబడుతున్నారు.

వసూల్... వాపస్..?

పల్లెల్లో బెల్ట్‌షాపు నిర్వహణ అనుమతుల కోసం ఓ నాయకుడికి ఒక్కొక్కరు రూ.20 వేలు ఇచ్చినట్లు సమాచారం. అధికారులు దాడులు చేయకుండా చూసుకుంటానని ఆయన భరోసా ఇచ్చినట్లు సమాచారం. ఇలా వసూలు చేసిన మొత్తాన్ని మద్యం దుకాణాలకు దరఖాస్తు చేసి నష్టపోయినవారికి ఇస్తామని చెప్పినట్లు ప్రచారం జరుగుతోంది. దీంతోపాటు క్వార్టర్‌పై రూ.10 తనకు ఇవ్వాలని ఆయన చెప్పినట్లు సమాచారం. ఈ విషయం తెలుసుకున్న ఓ ముఖ్య నాయకుడు, ఆయనను మందలించారని, దీంతో రూ.10 వసూలు ఆగిపోయిందని సమాచారం. బెల్ట్ షాపు నిర్వాహకులతో వసూలు చేసిన రూ.20 వేలు కూడా వెనక్కు ఇస్తామని చెప్పినట్లు తెలిసింది. ఈ క్రమంలో బెల్ట్ షాపులకు తీసుకువెళ్లే మద్యం బాటిళ్లను తమ వర్గీయులకు చెందిన ఆ రెండు వైన్ షాపులలో మాత్రమే కొనాలని హుకుం జారీ చేశారని తెలిసింది.

పట్టించుకోని ఎక్సైజ్‌శాఖ

బెల్టుషాపుల నిర్మూలన, అక్రమ మద్యం విక్రయాలను అరికట్టాల్సిన ఎక్సైజ్‌శాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. పల్లెల్లో విచ్చలవిడిగా మద్యం విక్రయాలు జరుగుతున్నా.. తూతూమంత్రంగా దాడులు నిర్వహించి చేతులు దులుపుకుంటున్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులకు నెలవారీ మామూళ్లు ఇచ్చేలా ఒప్పందం కుదిరిందని, అందుకే పట్టించుకోవడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. మరోవైపు అధికారపార్టీ నాయకుల ఒత్తిళ్ల కారణంగా బెల్టుషాపుల జోలికి వెళ్లడం లేదని అంటున్నారు.

బెల్టు షాపులను అరికడతాం..



పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో బెల్టుషాపులను నివారిస్తాం. ఇప్పటికే పలు బెల్టు షాపులపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేశాము. ప్రజలు సహకారంతో త్వరలోనే పూర్తిస్థాయిలో అరికడతాం.

\- గురునాథరెడ్డి, ఎక్సైజ్ సీఐ, గుత్తి

మద్యంపై నిఘా వేయండి

ఎక్సైజ్ శాఖ డీసీ నాగమద్దయ్య


మాట్లాడుతున్న డీసీ నాగమద్దయ్య

అనంతపురం అర్బన్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): మద్యం దుకాణాలలో నిబంధనల అతిక్రమిస్తే చర్యలు తీసుకోవాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య ఆదేశించారు. దీనికోసం డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించాలని సూచించారు. అనంతపురం ఈఎస్ కార్యాలయంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్ మునిస్వామి, సూపరింటెండెంట్ రామమోహన్‌రెడ్డితో కలిసి ఏఈఎస్, సీఐలు, ఎస్‌ఐలతో బుధవారం ఆయన సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఎక్కడా బెల్టుషాపులు ఏర్పాటు చేయకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని అన్నారు. ఇప్పటికే ఎక్కడైనా బెల్టుషాపులు నిర్వహిస్తుంటే తక్షణమే దాడులు చేయాలని, నిర్వాహకులపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ఇతర రాష్ట్రాల నుంచి జిల్లాలోకి అక్రమంగా మద్యం సరఫరా కాకుండా సరిహద్దు ప్రాంతాల్లో నిఘాను మరింతగా పెంచాలని సూచించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

నేడు అహుడా చైర్మన్ వరుణ్ రాక

ఘన స్వాగతానికి జనసేన ఏర్పాట్లు



అనంతపురం ప్రెస్‌క్లబ్, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): జనసేన జిల్లా అధ్యక్షుడు టీసీ వరుణ్ అహుడా చైర్మన్ హోదాలో తొలిసారి జిల్లాకు వస్తున్నారు. ఆయనకు ఘన స్వాగతం పలికేందుకు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు నగరంలో భారీ ఏర్పాట్లు చేశారు. భారీ కాన్వాయ్‌తో టీసీ వరుణ్ గురువారం ఉదయం 10.30 గంటలకు గుత్తి సమీపంలోని బాటలో సుంకులమ్మ ఆలయం వద్దకు చేరుకుంటారు. అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించుకుంటారు. అక్కడి నుంచి దాదాపు 300 వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహిస్తారు. గుత్తి టోల్‌గేట్, కల్లూరు, పాములరాయి, సోములదొడ్డి ఆంజనేయస్వామి సర్కిల్, శ్రీ7 కన్వెన్షన్ హాల్ మీదుగా అనంతపురం నగరంలోకి చేరుకుంటారు. గుత్తిరోడ్డు ఐదులైట్ల సర్కిల్, పాతూరు గాంధీ సర్కిల్, శ్రీకంఠం సర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా క్లాక్‌టవర్ వరకూ భారీ ర్యాలీ నిర్వహిస్తారు. జనసేన నాయకులు, కార్యకర్తలు నగరంలో పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు.

రేపు సీడాప్ ఆధ్వర్యంలో

జాబ్‌మేళా

అనంతపురం క్లాక్‌టవర్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): డీఆర్‌డీఏ-వెలుగు, సీడాప్‌ల ఆధ్వర్యంలో ఈనెల 15న ఆర్ట్స్ కళాశాలలో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు పీడీ ఈశ్వరయ్య తెలిపారు. ఉమ్మడి జిల్లాకు చెందిన 19-30 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఇంటర్, డిగ్రీ చదివిన మహిళలు, పురుషులు అర్హులన్నారు. ఎంపికైన వారు ఫ్యూషన్ ఫైనాన్స్ కంపెనీలో రిలేషన్‌షిప్ ఆఫీసర్‌గా అనంతపురం, రాయదుర్గం, తాడిపత్రి, గుంతకల్లు, కదిరి, పెనుకొండ, హిందూపురం, గోరంట్లలో పనిచేయాల్సి ఉంటుందన్నారు. వివరాలకు ఫోన్ నంబరు 08554-27 1122, సెల్ నంబరు 8985091256లను సంప్రదించాలని కోరారు.

డీఎస్‌డీఓ

సస్పెన్షన్

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్


షేక్ షఫీ

అనంతపురం క్లాక్‌టవర్, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి (డీఎస్‌డీఓ) షేక్ షఫీపై సస్పెన్షన్ వేటు పడింది. ఈ మేరకు శాప్ వైస్ చైర్మన్ రవి నాయుడు, ఎండీ గిరీషా బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. డీఎస్‌ఏలో జనరేటర్, క్రీడాసామగ్రి అమ్ముకోవడం, విరాళాలను దుర్వినియోగం చేయడం, డిపాజిట్ స్వాహా చేయడం వంటి ఆరోపణలు ఎదుర్కొంటున్న షఫీపై ఇప్పటికే వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. ఆయన అవినీతి బాగోతాలపై ఆంధ్రజ్యోతిలో పలు కథనాలు వచ్చాయి. దీంతో స్పందించిన శాప్ చైర్మన్, ఎండీ.. చర్యలకు ఉపక్రమించారు. ఆరోపణలపై పూర్తి స్థాయి విచారణ జరిపించి, నివేదిక ఇవ్వాలని కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్‌కు ఉత్తర్వులు పంపించారు. శ్రీసత్యసాయి జిల్లా డీఎస్‌డీఓ డి.ఉదయ్‌భాస్కర్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఆయన గురువారం బాధ్యతలు స్వీకరిస్తారు.

బాలల దినోత్సవ శుభాకాంక్షలు
మాస్టర్స్ సైనిక్ అకాడమి
MASTER'S SAINIK ACADEMY
NAVODAYA | SAINIK | SCHOOL | APRS | TUTIONS
సైనిక్ స్కూల్, నవోదయ, గురుకుల, RMS, RIMC ఎంట్రెన్స్ ఎగ్జామ్ కోచింగ్
ADMISSIONS OPEN
Day Scholar/Residential/Semi Residential
శ్రీ శారదా బుక్‌స్టాల్ దగ్గర, విద్యారణ్య నగర్, కళ్యాణదుర్గం రోడ్, అనంతపురము. 6303908099

APS RTC
టెండరు ప్రకటన
పల్లె వెలుగు
అనంతపురం జిల్లా పరిధిలోని వివిధ డిపోలకు సంబంధించిన ... LCD TVలు ... (1) టెండరు ఫారములు సంబంధిత డిపో మేనేజరు వారి కార్యాలయములో తేది.14-11-2024 నుండి తేది.25-11-2024 వరకు అన్ని పనిదినములలో ఉదయం 10.30 గంటల నుండి సా॥5.00 గంటల వరకు అమ్మబడును. 2) పూర్తి చేసిన టెండరు ఫారములను తేది.26-11-2024న ఉ॥10.30 గంటల నుండి మ॥02.00 గంటల లోపల జిల్లా ప్రజా రవాణా అధికారి కార్యాలయం, అనంతపురం నందు ఏర్పాటు చేసిన బాక్సు నందు వేయవలెను. ... మ.03.00 గంటలకు టెండరుదారుల సమక్షములో టెండర్లు తెరవబడును. (3) పూర్తి వివరములకు మా వెబ్‌సైట్ :https://www.apsrtc.ap.gov.in లో Tenders ను చూడగలరు. (5) ఎట్టి కారణము చూపకుండా టెండర్లు అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు APSRTC కి పూర్తి అధికారము కలదు.
నెం.P3/797(01)/2024- DPTO(ATP), తేది :13-11-2024 సం/- జిల్లా ప్రజా రవాణా అధికారి, అనంతపురం.

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్
వేలం కోసం బహిరంగ ప్రకటన
తాకట్టు బంగారు ఆభరణాల ఆస్తుల ఇ-వేలం కోసం బహిరంగ ప్రకటన
దిగువ ఖాతాలలో తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలాన్ని దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద యాక్సిస్ బ్యాంక్ నిర్వహించుటకు ప్రతిపాదించినదని నిర్దేశిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.
దిగువ తెలిపిన రుణగ్రహీతలు సెక్యూరిటీ నిమిత్తం బ్యాంక్ పేరున బంగారు ఆభరణాలు (బంగారు రుణ సౌకర్యం) తాకట్టుపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సదుపాయాలను వినియోగించుకున్నారు. వినియోగించుకున్న బంగారు రుణ సౌకర్యం నిమిత్తం తమ బకాయి మొత్తాలను చెల్లించాల్సిందిగా రుణగ్రహీత/హామీదార్లను కోరుతూ రుణగ్రహీత/హామీదార్లకు డిమాండ్ నోటీసులు జారీ చేశారు. అయితే రుణగ్రహీత/హామీదార్లు బకాయి రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున తాకట్టు ఇన్‌వోక్ చేయుట బ్యాంకుకు తప్పనిసరి అయింది మరియు షెడ్యూల్‌లో ఆస్తిలో మరింతగా వివరించిన తాకట్టు బంగారు ఆభరణాలను "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా" "అక్కడ ఏమున్నదో అదే" "అక్కడ ఏది ఉంటే అదే" మరియు "ఎటువంటి అవలంబన లేని" ప్రాతిపదికన తేది: **25 నవంబర్, 2024న మ.12.30గం. నుండి మ.3.30 గం.వరకు** (ఇ-వేలం సమయం) ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించబడినది.
రుణగ్రహీతలు మరియు బకాయి మొత్తం వివరాలు

క్రమ.	బ్రాంచ్ పేరు	రుణ ఖాతా నం	వినియోగదారు పేరు	బకాయి మొత్తం	డిమాండ్ నోటీసు తేది	స్థూల బరువు	నికర బరువు
1	గుంతకల్ ANTP AP	xxxxxxxxxxxx9843	బేల్దారి సురేష్	146264	07-జూన్-24	26	23.1
2	గుంతకల్ ANTP AP	xxxxxxxxxxxx5298	షేక్ అక్బర్ భాషా	162152	07-జూన్-24	27	26
3	గుంతకల్ ANTP AP	xxxxxxxxxxxx7147	వడ్డె మహేశ్వరి	74722	04-ఆగస్టు-24	13.5	12.5
4	హిందూపూర్ AP	xxxxxxxxxxxx6503	కె. జంతుల్ ఫిర్దోష్	125892	04-ఆగస్టు-24	32.9	32
5	గుంతకల్ ANTP AP	xxxxxxxxxxxx8419	బోయ మంజు	141143	24-సెప్టెంబర్-24	25.1	24.1
6	తాడిపత్రి (AP)	xxxxxxxxxxxx0553	కొట్టెమిద్ది హరీష్‌కుమార్ రెడ్డి	244114	24-సెప్టెంబర్-24	51	43.9
7	ధర్మవరం (AP)	xxxxxxxxxxxx5505	వడ్డే నర్సింహ	177578	24-సెప్టెంబర్-24	36.77	31
8	గుంతకల్ ANTP AP	xxxxxxxxxxxx8168	ఎరూర్ రెడ్డి విద్య	102326	24-సెప్టెంబర్-24	20.8	18.8
9	తాడిపత్రి (AP)	xxxxxxxxxxxx0077	బొమ్మిరెడ్డి జయచంద్రారెడ్డి	2184515	25-అక్టోబర్-24	435.9	401.3
10	గుంతకల్ ANTP AP	xxxxxxxxxxxx9571	ఎనుగొండ లక్ష్మీదేవి	102493	25-అక్టోబర్-24	30	28.5
11	గుంతకల్ ANTP AP	xxxxxxxxxxxx6954	కె. శిల్ప	65081	25-అక్టోబర్-24	23	21
12	గుంతకల్ ANTP AP	xxxxxxxxxxxx8027	ఎరూర్ రెడ్డి పవిపవన్ కుమార్	49459	25-అక్టోబర్-24	10	9
13	గుంతకల్ ANTP AP	xxxxxxxxxxxx9826	ముదావత్ శంకర్ నాయక్	120346	25-అక్టోబర్-24	32.4	25
14	అనంతపూర్ (AP)	xxxxxxxxxxxx6715	దుగ్గెం చంద్రమౌళి	102599	25-అక్టోబర్-24	22.6	19.5
15	తాడిపత్రి (AP)	xxxxxxxxxxxx6954	చాకలి గురుమూర్తి	169934	25-అక్టోబర్-24	46.1	41.4
16	గుంతకల్ ANTP AP	xxxxxxxxxxxx5466	షేక్ అబీదా బేగం	120916	25-అక్టోబర్-24	24.8	23.8
17	ధర్మవరం (AP)	xxxxxxxxxxxx3201	సాకె మధుసూదన్ రాజు	62028	25-అక్టోబర్-24	13.29	12
18	తాడిపత్రి (AP)	xxxxxxxxxxxx9877	బోరు ప్రతాప్‌రెడ్డి	199564	25-అక్టోబర్-24	43.7	39.3
19	హిందూపూర్ (AP)	xxxxxxxxxxxx8487	బెస్త కల్పన	148941.7	25-అక్టోబర్-24	34.9	33.3
20	గుంతకల్ ANTP AP	xxxxxxxxxxxx5387	హరిపల్లె సుమతి	100403	25-అక్టోబర్-24	20.1	19.6
21	గుంతకల్ ANTP AP	xxxxxxxxxxxx0993	మద్ది భాగ్యమ్మ	90294	25-అక్టోబర్-24	20	17.8
22	గుంతకల్ ANTP AP	xxxxxxxxxxxx4500	గొంతకల్ ముణెమ్మ	50339	25-అక్టోబర్-24	15.9	11.9
23	హిందూపూర్ (AP)	xxxxxxxxxxxx8962	నరసింహమూర్తి జిఎ	57342	26-ఆగస్టు-24	14.4	13.7
24	బళ్లారి రోడ్ ANTP AP	xxxxxxxxxxxx9580	దళవాయి వెంకటరాములు	101715	01-అక్టోబర్-24	23.9	20.6
25	అనంతపూర్ (AP)	xxxxxxxxxxxx8304	శ్రీ గిరిశెట్టి జగదీష్	112912	25-అక్టోబర్-24	26.5	24.5
26	హిందూపూర్ (AP)	xxxxxxxxxxxx2774	రాఘవేంద్ర ఉత్తర్	49603	04-మే-24	18	16
27	కదిరి KIR AP	xxxxxxxxxxxx9584	కోమెర వెంకటేశు	40176	25-అక్టోబర్-24	12.7	10
28	పుట్టపర్తి PUT AP	xxxxxxxxxxxx6287	మోట సందీప్	118874	25-అక్టోబర్-24	24.75	24.4
29	కళ్యాణదుర్గ్ AP	xxxxxxxxxxxx9024	హోస్‌పేట్ శ్రీనివాసులు	115888	25-అక్టోబర్-24	24.6	23.9

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం తేదీని మార్పు చేయు/ఖాతాను తొలగించు హక్కు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ కలిగియున్నది. వేలం ఆన్‌లైన్‌లో https://gold.samil.in (ఆన్‌లైన్ విక్రయదారు వెబ్‌సైట్) మ.12.30 గం. నుండి మ.3.30 గం. (సమయం) వరకు నిర్వహించబడుతుంది. సవివరమైన నియమనిబంధనల కొరకు ఇవి ఇవ్వబడిన వెబ్‌సైట్ https://gold.samil.in (ఆన్‌లైన్ విక్రయదారు వెబ్‌సైట్)కు లాగాన్ చేయగలరు.
ప్రదేశం : అనంతపురం+సత్యసాయి జిల్లా అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

బాలల దినోత్సవ శుభాకాంక్షలు
నేటి బాలలే రేపటి పౌరులు. విద్యార్థినీ విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు, అధ్యాపక బృందానికి అందరికీ
బాలల దినోత్సవ శుభాకాంక్షలు
కరస్పాండెంట్: Y.C.మద్దయ్య
శ్రీ ఉషోదయ E.M.హైస్కూల్
(A.P. ప్రభుత్వంచే గుర్తింపు పొందినది)
R.K.నగర్, అనంతపురం.

బాలల దినోత్సవ శుభాకాంక్షలు
నేటి బాలల చేతుల్లోనే రేపటి భవిష్యత్ ఉంది. దేశానికి దిశా నిర్దేశం చూపే బాలలందరికీ
బాలల దినోత్సవ శుభాకాంక్షలు
కరస్పాండెంట్: జి.దస్తగిరి B.Tech., B.Ed
జమీదా ట్యుటోరియల్స్
ఫవర్ ఆఫీస్ ఎదురుగా, భోయవీధి, పాతవూరు, అనంతపురం.

సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్
CUB TRUST AND EXCELLENCE SINCE 1904
క్రెడిట్ రికవరీ మరియు మేనేజ్‌మెంట్ శాఖ
పరిపాలనా కార్యాలయము : నం. 24-B, గాంధీనగర్, కుంభకోణం - 612001.
ఇ-మెయిల్ ఐడి: crmd@cityunionbank.in,
ఫోన్ : 0435-2432322, ఫ్యాక్స్ : 0435-2431746

SARFAESI చట్టం 2002 క్రింద టెండరు-సహిత-వేలం అమ్మకం ప్రకటన

రుణగ్రహీతలు/హామీదారులు: నం.1) శ్రీమతి జి. విజయలక్ష్మి, భర్త జి. మురళీ కృష్ణ, డి.నం.9-89, తొగట స్ట్రీట్, ధర్మవరం-515671. నం.2) శ్రీ జి. మురళీకృష్ణ, తండ్రి జి. కొండన్న, డి.నం.9-89, తొగట స్ట్రీట్, ధర్మవరం-515671. నం.3) శ్రీ వై. శ్రీనివాసులు, తండ్రి నారాయణ స్వామి, డి.నం.11-912, కెపిటి స్ట్రీట్, ధర్మవరం. నం.4) మెసర్స్ శ్రీ జయలక్ష్మి సిల్క్స్, డి.నం.11-753, తొగట స్ట్రీట్, ధర్మవరం-515671 నుండి 25-09-2024 నాటికి రూ.62,87,393/- (రూపాయలు అరవై రెండు లక్షల ఎనభై ఏడు వేల మూడు వందల తొంభై మూడు మాత్రమే) మరియు బ్యాంకుచే 26-09-2024 నుండి చార్జి చేయబడే తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు, ఏవేని ఇతర బకాయిలతో కలిపి రాబట్టుకొనుటకు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002లోని రూలు 8(6) & 9 క్రింద, SARFAESI చట్టం 2002 క్రింద సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్‌కు తనఖా పెట్టిన దిగువ ఆస్తి/ఆస్తులు బ్యాంక్ అధీకృత అధికారిచే టెండరు-సహిత- బహిరంగ వేలంలో విక్రయించబడును.

మా బ్యాంక్‌కు తనఖా పెట్టిన స్థిరాస్తులు
షెడ్యూలు - ఎ : (శ్రీమతి జి. విజయలక్ష్మి భర్త జి. మురళీ కృష్ణకు చెందిన ఆస్తి)
HUP RD లో DMM SRD లో ధర్మవరం మునిసిపల్ ఏరియాలోని తొగట స్ట్రీట్‌లోని ఇంటి ఆస్తి, డి.నంబర్లు 11/753, 754, 755 (ఎస్.నం. 436-2)= ఈస్ట్-వెస్ట్ - 27 1/2 అడుగులు x నార్త్-సౌత్ 25 అడుగులు లేదా 8.382 x 7.620 మీటర్లు లేదా 76.38 చదరపు గజాలు, సరిహద్దులు: తూర్పు: పబ్లిక్ రస్తా, దక్షిణం: బి.నరసింహులు ఇల్లు, డి.నం. 11/752, పశ్చిమం: బి.నరసింహులు ఇల్లు, డి.నం. 11/752, ఉత్తరం: పబ్లిక్ రస్తా.

రిజర్వు ధర: రూ. 42,00,000/-
(రూపాయలు నలభై రెండు లక్షలు మాత్రమే)

షెడ్యూలు - సి : (శ్రీ వై. శ్రీనివాసులు తండ్రి నారాయణ స్వామికి చెందిన ఆస్తి)
ATP RD లో DMM SRD లో కెపిటి స్ట్రీట్, ధర్మవరం మునిసిపల్ ఏరియాలోని ఇంటి ఆస్తి. డి.నం. 11/912, ఈస్ట్-వెస్ట్ 81 అ.లు x నార్త్-సౌత్ 14 అ.లు లేదా 24.686 మీటర్లు x 4.268 మీటర్లు లేదా 126 చ.గజాలు. సరిహద్దులు: తూర్పు: రోడ్, దక్షిణం: పుట్లూరు అప్పయ్య ఇల్లు, పశ్చిమం: రుద్ర కేశవ నారాయణ ఖాళీ స్థలం, ఉత్తరం: పుట్లూరు కోనప్ప ఖాళీ స్థలం.

రిజర్వు ధర: రూ. 47,00,000/-
(రూపాయలు నలభై ఏడు లక్షలు మాత్రమే)

వేలం వివరాలు

టెండరు-సహిత-వేలం అమ్మకం తేది:	ప్రదేశం
16-12-2024	సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, ధర్మవరం శాఖ, డి.నం.9-98 నుండి 101, వరలక్ష్మి థియేటర్ రోడ్, ధర్మవరం, అనంతపురం, ఆంధ్రప్రదేశ్-515671, టెలిఫోన్ : 08559-222199, సెల్ నం. 9396643861

టెండరు-సహిత-వేలం అమ్మకం నియమ నిబంధనలు :
1. కాగోరు బిడ్డర్లు వేలంలో స్వయంగా పాల్గొనవలెను మరియు వ్యక్తిగతంగా పాల్గొనాలి మరియు అందుకు సంబంధించి అతని/ఆమె కొరకే అతను/ఆమె బిడ్డింగ్ వేస్తున్నట్లు వ్రాతపూర్వక ప్రకటన ఇవ్వవలసి ఉంటుంది. 2. కాగోరు బిడ్డర్లు ది మేనేజర్, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, ధర్మవరం శాఖ, డి.నం.9-98 నుండి 101, వరలక్ష్మి థియేటర్ రోడ్, ధర్మవరం, అనంతపురం, ఆంధ్రప్రదేశ్-515671 వారి నుండి టెండరు ఫారాలను పొందవచ్చును. 3. కాగోరు బిడ్డర్లు వారి బిడ్లను "సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్" పేరున తీసిన రిజర్వు ధరలో 10 శాతం బయానా కొరకు డిమాండ్ డ్రాఫ్ట్/పే ఆర్డర్ రూపంలో ఉన్నదానితోపాటుగా ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ. 12.00 గం.లకు లేదా అలోగా అధీకృత అధికారి, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ వారి చిరునామాకు సీల్డు ఎన్వలప్‌లో నిర్దిష్టపరిచిన టెండరు ఫారంలో మాత్రమే వారి బిడ్లను దాఖలు చేయవలెను. 4. ఆస్తి తనిఖీ మరియు ఇతర వివరాల కొరకు కాగోరు కొనుగోలుదారు టెలిఫోన్ : 08559-222199, సెల్ నం. 9396643861లను సంప్రదించవచ్చును. 5. ఆస్తి / ఆస్తులు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది" మరియు "ఏది ఎక్కడ ఉంటే అదే" ప్రాతిపదికన విక్రయించబడతాయి. 6. ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ. 01.00 గం.కు కాగోరు బిడ్డర్ల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరవబడతాయి. అమ్మకం సాధారణంగా ముగింపు టెండర్ల రూపంలోనే ఉంటుంది. అధీకృత అధికారి అతని విచక్షణ మేరకు టెండరు ప్రక్రియ ముగింపు సమయంలో స్వీకరించబడిన దానికన్నా అత్యధిక బిడ్‌ను కోట్ చేయుటకు ఆసక్తి వ్యక్తం చేసిన బిడ్డర్ల మధ్య బహిరంగ వేలం నిర్వహించవచ్చును మరియు అటువంటి సందర్భంలో అత్యధిక బిడ్ వేసిన వ్యక్తికే అమ్మకం సంక్రమిస్తుంది. అయితే అమ్మకం సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ నిర్ధారణకు లోబడి ఉంటుంది. 7. గెలుపొందిన బిడ్డరు అమ్మకం పూర్తయిన వెంటనే అమ్మకం మొత్తంలో 25% (చెల్లించిన బయానా కలిపి) చెల్లించాలి మరియు మిగిలిన 75% మొత్తమును అమ్మకం నిర్ధారణ తేదీ నుండి 15 రోజులలోగా చెల్లించాలి. లేనిచో ముందుగా డిపాజిట్ చేసిన 25% మొత్తం స్వాధీనం చేసుకొనబడుతుంది. 8. ఇందులో నిర్దిష్టపరచిన కాలపరిమితిలోగా మొత్తం అమ్మకం ప్రతిఫలం అందుకున్న తరువాత మాత్రమే గెలుపొందిన కొనుగోలుదారు పేరు మీద అమ్మకం సర్టిఫికెట్‌ను అధీకృత అధికారి జారీ చేస్తారు. 9. చట్టం క్రింద వర్తించు విధంగా స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు వంటి కన్వేయన్స్ కొరకు చెల్లించాల్సిన చార్జీలు/ఫీజులు గెలుపొందిన కొనుగోలుదారు భరించవలసి ఉంటుంది. 10. ప్రభుత్వానికి, ప్రభుత్వ రంగ సంస్థలకు మరియు స్థానిక సంస్థలకు బకాయిలు ఉన్న ఏవేని చట్టబద్ధ బకాయిలు (న్యాయపరంగా ఇంటి పన్ను, విద్యుత్ చార్జీలు మరియు ఇతర బకాయిలు) TDS, GST గెలుపొందిన బిడ్డరే చెల్లించాలి. 11. ఎటువంటి కారణం తెలియజేయకుండా బిడ్లను అంగీకరించు లేదా తిరస్కరించు లేదా అమ్మకాన్ని వాయిదా వేయు లేదా రద్దు చేయు అన్ని అధికారాలు అధీకృత అధికారి కలిగి ఉన్నారు.
ప్రదేశం : కుంభకోణం, తేది: 01-10-2024 అధీకృత అధికారి
నమోదిత కార్యాలయం: 149, T.S.R. (Big) స్ట్రీట్, కుంభకోణం, తంజావూరు జిల్లా, తమిళనాడు-612001, CIN - L65110TN1904PLC001287, టెలిఫోన్ నం.0435-2402322, ఫ్యాక్స్:0435-2431746, వెబ్‌సైట్: www.cityunionbank.com

బాలల దినోత్సవ శుభాకాంక్షలు
విద్యార్థినీ, విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు అందరికీ
బాలల దినోత్సవ శుభాకాంక్షలు
భారత్ విద్యానికేతన్ స్కూల్
రంగస్వామి నగర్, అనంతపురం.
సెల్:9866672624
కరస్పాండెంట్: ఎం.నాగరాజు

5వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అలంకార్ ట్రేడర్స్
Dealers in Plywood - Laminates - Glass - Hardware Sanitary, Paints, Wholesale & Retail
జావా షోరూమ్ పక్కన, రుద్రంపేట సర్కిల్, అనంతపురము
ALANKAAR TRADERS
Authorized Distributor : Asian Paints BATH Division
గత 5 సంవత్సరములుగా మీ అమూల్యమైన ఆశీస్సులతో మమ్ములను ఆదరిస్తున్న మా కస్టమర్లకు, ఉమ్మడి జిల్లా యావత్తు ప్రజానీకానికి, కార్పెంటర్లకు, ప్లంబర్లకు, పెయింటర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులందరికీవే మా హృదయపూర్వక ఐదవ వార్షికోత్సవ కృతజ్ఞతాభివందన శుభాకాంక్షలతో.. మీ..
royale bathsense
ALL TYPE OF BUILDING NEEDS AVAILABLE AT "ALANKAAR TRADERS"
కేశనపల్లి వెంకటచౌదరి సెల్: 9440948919
కేశనపల్లి శంకర్‌నాయుడు సెల్: 9740083267

ఆంధ్రజ్యోతికి 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
71వ అఖిల భారత సహకార వారోత్సవాలు
వికసిత్ భారత్ నిర్మాణంలో సహకార సొసైటీల పాత్ర కీలకం నవంబరు 14వ తేదీ 2024 నుంచి నవంబరు 20వ తేదీ 2024 వరకు రెండు జిల్లా ల ప్రజలు, రైతులు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు (పీఏసీఎస్) ఖాతాదారులకు సహకార వారోత్సవాల శుభాకాంక్షలు. గ్రామ స్థాయిలో సహకార వ్యవస్థను బలోపేతం చేయడానికి సొసైటీల పాత్ర కీలకం.
జిల్లా సహకార శాఖ అధికారులు (డీసీఓలు)
అనంతపురం - అరుణకుమారి, శ్రీ సత్యసాయి - కృష్ణానాయక్



న్యూస్‌బాక్స్

శబరిమలకు ప్రత్యేక రైళ్లు

గుంతకల్లు, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): ప్రయాణికుల రద్దీ నియంత్రణకు శబరి మలకు గుంతకల్లు డివిజన్ మీదుగా ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు రైల్వే అధికారులు బుధవారం తెలిపారు. కాచిగూడ-కొట్టాయం-కాచిగూడ (వయా గుత్తి) ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. కాచిగూడ-కొట్టాయం (నం. 07133) రైలు ఈ నెల 14, 21, 28 తేదీల్లో కాచిగూడలో మధ్యాహ్నం 3-40 గంటలకు బయలుదేరి మరుసటి రోజు సాయంత్రం 6-50 గంటలకు కొట్టాయం చేరుతుందన్నారు. దీని తిరుగు ప్రయాణపు రైలు (నం. 07134) ఈ నెల 15, 22, 29 తేదీల్లో కొట్టాయంలో రాత్రి ఎనిమిదిన్నరకు బయలుదేరి, మరుసటి రోజు రాత్రి 11-40 గంటలకు కాచిగూడకు చేరుతుందన్నారు. అలాగే హైదరాబాదు-కొట్టాయం (నం. 07135) రైలు (వయా గుంతకల్లు) ఈ నెల 19, 26 తేదీల్లో మధ్యాహ్నం 12 గంటలకు హైదరాబాదులో బయలుదేరి, మరుటిరోజు మధ్యాహ్నం 4-10 గంటలకు కొట్టాయం చేరుకుంటుందన్నారు. దీని తిరుగు ప్రయాణపు రైలు (నం. 07136) ఈ నెల 20, 27 తేదీల్లో కొట్టాయంలో సాయంత్రం 6-10 గంటలకు బయలుదేరి మరుటిరోజు రాత్రి 11-45 గంటలకు హైదరాబాదుకు చేరుతుందన్నారు. నాందేడ్-కొల్లాం (నం 07139) ప్రత్యేక రైలు (వయా గుంతకల్లు) ఈ నెల 16న నాందేడ్‌లో ఉదయం 8-20 గంటలకు బయుదేరి మరుసటి రోజు రాత్రి పదిన్నరకు కొల్లాం చేరుతుందన్నారు. దీని తిరుగు ప్రయాణపు రైలు (నం. 07140) ఈనెల 18న కొల్లాంలో తెల్లవారుజాము రెండున్నరకు బయలుదేరి మరుసటిరోజు మధ్యాహ్నం 12 గంటలకు నాందేడ్‌కు చేరుతుందన్నారు. మౌలాలి-కొల్లాం ప్రత్యేక రైలు (నం. 07141) (వయా గుంతకల్లు) ఈనెల 23, 30 తేదీల్లో మౌలాలిలో మధ్యాహ్నం 2-45 గంటలకు బయలుదేరి, మరుసటిరోజు రాత్రి పదిన్నరకు కొల్లాం చేరుతుందన్నారు. దీని తిరుగుప్రయాణపు రైలు (నం. 07142) ఈ నెల 25, డిసెంబరు 2న కొల్లాంలో తెల్లవారుజాము రెండున్నరకు బయలుదేరి మరుసటిరోజు మధ్యాహ్నం 1 గంటకు మౌలాలికి చేరుతుందని వివరించారు.

గుత్తిలో చిరుత సంచారం



ఇదే.. ఆ చిరుత అంటున్నారు..

గుత్తి, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): పట్టణ శివారులోని కర్నూలు రోడ్డు మోడల్ స్కూల్ సమీపంలోని గుట్టలో మంగళవారం చిరుత సంచరించినట్లు వదంతులు వ్యాపించాయి. చిరుత సంచరిస్తోందని స్థానికులు అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. దీంతో ఫారెస్ట్ అధికారులు కొండ గుట్టలలో గాలింపు చర్యలు చేపట్టారు. అయితే బుధవారం కూడా చిరుత కనిపించినట్లు స్థానికులు చెబుతున్నారు. దీంతో గుట్టలకు సమీపంలో ఉన్న కేపీఎస్ కాలనీ వాసులు భయాందోళన చెందుతున్నారు. అయితే చిరుత సంచారం వాస్తవం కాదని, పుకార్లు నమ్మవద్దని అటవీ శాఖ అధికారి మధుబాబు తెలిపారు. కొండ గుట్టల్లో చిరుత సంచరించినట్లు ఎలాంటి ఆనవాలు కనిపించలేదన్నారు.

బోధనేతర పనుల నుంచి మినహాయించాలి

- ఏపీటీఎఫ్ నాయకులు



మాట్లాడుతున్న సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేష్

అనంతపురం విద్య, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): బోధనేతల పనుల నుంచి టీచర్లను మినహాయించాలని ఏపీటీఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఉపాధ్యాయభవన్‌లో ఆ సంఘం నాయకులు బుధవారం సమావేశం నిర్వహించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేష్, ప్రధానకార్యదర్శి సిరాజుద్దీన్, రాష్ట్ర పూర్వ కార్యదర్శి నరసింహులు మాట్లాడుతూ అనేక యాప్‌ల వల్ల టీచర్లపై పని ఒత్తిడి పెరుగుతోందన్నారు. త్వరలో ఎస్ఏ-1 పరీక్షలు ప్రారంభమవుతాయన్నారు. చాలా స్కూళ్లలో సిలబస్ ఇంకా పూర్తి చేయలేని దుస్థితి ఉందన్నారు. మరోవైపు అపార్ ఐడీల జనరేషన్ అంటూ ఇంకో సమస్య తీసుకొచ్చి టీచర్లపై పెట్టారన్నారు. ఇలా అనేక బోధనేతర పనుల వల్ల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఇబ్బందిపడే పరిస్థితులు ఉన్నాయన్నారు. 12వ పీఆర్సీని సకాలంలో అమలు చేయాలన్నారు. తక్షణం మధ్యంతర భృతి 30 శాతం చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు సతీష్, సర్దార్‌వలి, రమణ, వన్నప్ప, లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు, తిప్పేస్వామి, మహేష్, హిమగిరి, సుహేల్, రంగనాయకుడు, బాబ్జాన్, అలీ, అబ్దుల్ రజాక్, కలీముల్లా, ఫక్రుద్దీన్ పాల్గొన్నారు.

మరో ప్రపంచం



అదేమీ పారిపోదు..!
అందులో ఉన్నదీ
మాయమైపోదు..!
అయినా ఎందుకో..
ఆత్రం..!
నడుస్తున్నా..
పడుకున్నా..
కూర్చున్నా..
చూపులన్నీ దానిపైనే..!
అర్థం చేసుకోండి..
ఇది అనర్థానికి దారితీస్తుంది..!

(అనంతపురం కలెక్టరేట్ సమీపంలో బుధవారం..)

చమత్కారాల కవికాకి

ఉపాధ్యాయుడిగా ఆటపాటలతో విద్యాబోధన

కవిగా ఆర్ద్రతతో రచనలు

నేడు కవి జై సీతారాం శతజయంతి





బహుమతి అందుకున్న జైసీతారాం చిత్రించిన కార్టూన్

పెనుకొండ, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): ఆట, పాటలతో విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధిస్తూ, కవిగా కలకాలం నిలిచే రచనలు చేశారు జై సీతారాం(కవి కాకి). చదువు చెప్పడమంటే పిల్లల్ని కొట్టడమనే అర్థం ఉన్న రోజుల్లో ప్రాథమిక ఉపాధ్యాయుడుగా తన సృజనాత్మకతతో ఆట, పాటల ద్వారా సులువుగా పాఠ్యాంశాలు విద్యార్థులకు అర్థం అయ్యేలా బోధించారు. జై సీతారాం శ్రీసత్యసాయి జిల్లా రొద్దం మండల కోగిర గ్రామంలో 1924 నవంబరు 14న ఓ నిరుపేద కుటుంబంలో జన్మించారు. స్వగ్రామంలోనే ప్రాథమిక విద్య పూర్తి చేశారు. కుటుంబ పరిస్థితుల కారణంగా మేకల కాపరిగా పనిచేశారు. అయితే చదువుకోవాలనే కోరిక తీవ్రమై పెనుకొండకు పారిపోయి అష్టకష్టాలు పడి 8వ తరగతి వరకు చదివారు. అనంతరం ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా స్థిరపడ్డారు.

ఆటపాటలతో బోధన

పిల్లలకెప్పుడూ వేడుక, వినోదం కావాలి, అందుకు అభినయంతో కూడిన పాటలు కావాలి. భాషే మానసిక వికాసానికి మూలమని నమ్మి పాటలు రాయడమూ, పాడటాన్ని జై సీతారాం ప్రవృత్తిగా స్వీకరించారు. అలాగే చిట్టి పొట్టి పదాలతో ఎన్నో కవితా చమత్కారాలు చేశారు. ఆయన రాసిన వందలాది బాలగేయాలు రుషి వ్యాలీ ద్వారా, వెన్నెల విందు బాలసాహిత్య అకాడమీ ద్వారా ప్రచురణ పొందాయి. పిల్లలకు భాష నేర్పడం కోసం ఆయన నిత్యం పరిశోధకులుగా సున్నా వాచకం, పది అక్షరాలతో తెలుగు లిపిలాంటి ప్రయోగాలు ఎన్నో చేశారు. పాఠాలను పాటలుగా నేర్పి పిల్లలకు చదువంటే కష్టం కాకుండా ఇష్టపడేలా చేసేవారు.

అలరించిన రచనలు

పిల్లలనే కాక నిట్టూర్పులు, మదాంధ భారతం, సమతా చతుశృతి, రమ్‌సీసాలు లాంటి చందోబద్ధ రచనలతో సాహిత్యాభిమానులను ఎంతగానో అలరించారు. జై సీతారాం హృదయం పేదలు, స్త్రీలు, శ్రమజీవులు, దేశం పట్ల ఆర్ద్రంగా స్పందించేది. చెమట నీది, చేయి నీది, చేతిలోని చెమ్మనీది, మడక నీది, మానునీది, కాడిమేడి నీదిరా, కాడిమేడి పండించిన కడుపు కూడు ఏమాయెరా ? అంటూ రైతన్న బాధలను కవితాగానం చేశారు. కట్నాల వికృత స్వరూపాలపై సామాజిక రుగ్మతలపై కలం కత్తి దూశారు. ఎమర్జెన్సీలో జైలు శిక్ష అనుభవించారు. జైల్లో కూడా అరసం, విరసం, దిగంబర కవులతో జరిగిన సాహిత్య గోష్ఠులతో తన కలానికి పదును పెంచుకున్నారు. ఇంటికన్నా పదిలం ఇంది రమ్మ జైలు అంటూ చమత్కార కవితాగానాలు వినిపించారు. 1983లో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. ఎన్నో సత్కారాలు, అవార్డులు అందుకున్నారు. కవిగానే కాక చిత్రకారుడిగా తాను రాసిన బాలల సాహిత్యం, పాటలు, పద్యాల కోసం ఆయనే స్వయంగా పెన్సిల్‌తో బొమ్మలు గీశారు. ఇంతటి అద్భుత ప్రతిభాశాలి 9 అక్టోబరు 2000లో మృతి చెందారు.

నేడు శత జయంతి వేడుకలు

జై సీతారాం శత జయంతి వేడుకలను ఆయన స్వగ్రామమైన కోగిరలో నిర్వహించనున్నారు. గ్రామంలోని జడ్పీ హైస్కూల్ నందు కవికాకి కోగిర జైసీతారాం సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు అధ్యక్షుడు కోగిర జయచంద్ర ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రజాకవి ఏలూరి ఎంగన్న, సడ్లపల్లి చిదంబర్‌రెడ్డి, డా.గోపీనాథ్, కోనాపురం ఈశ్వరయ్య, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, జాబిలి చాంద్ బాషా హాజరవుతారన్నారు.

వివాదాస్పదంగా వీఏఏల ఉద్యోగోన్నతి

అన్యాయం చేశారంటూ ఎస్సీ కేటగిరి సిబ్బంది ఆందోళన

అనంతపురం అర్బన్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ (వీఏఏ)ల ఉద్యోగోన్నతి వివాదాస్పదంగా మారింది. ఉద్యోగోన్నతిలో తమకు అన్యాయం చేశారంటూ ఎస్సీ కేటగిరికి చెందిన సిబ్బంది ఆందోళన చెందుతున్నారు. దీనిపై వారంతా జాయింట్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయం యంత్రాంగం తర్జన భర్జనలో పడినట్లు సమాచారం. ఇదివరకే 16 మంది వీఏఏలకు ఉద్యోగోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తాము నిబంధనల మేరకే ఉద్యోగోన్నతులు ఇచ్చామని సంబంధిత అధికారులు పేర్కొంటున్నారు. అయితే తమకు జరిగిన అన్యాయంపై కోర్టుకు వెళతామని ఎస్సీ కేటగిరి సిబ్బంది స్పష్టం చేస్తున్నారు. ఉమ్మడి జిల్లా వ్యవసాయ శాఖలో 139 మంది వ్యవసాయ విస్తరణాధికారులు (ఏఈఓలు) పనిచేస్తున్నారు. ఇందులో 24 మంది గ్రేడ్ -1, 115 మంది గ్రేడ్ - 2 కింద విధులు నిర్వర్తిస్తున్నారు. మరో 26 ఏఈఓ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఆ ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని ఉన్నతాధికారుల నుంచి ఉత్తర్వులు వచ్చాయి. ఇందులో 60 శాతం సీనియార్టీ, రోస్టర్ వారిగా ఉద్యోగోన్నతులు కల్పించా లని, మిగిలిన 40 శాతం డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా భర్తీ చేయాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో ఖాళీ పోస్టుల్లో 60 శాతం ఉంటే 16 మంది వీఏఏలకు ఉద్యోగోన్నతి కల్పించే ప్రక్రియ చేపట్టారు. సదరు 16 పోస్టుల్లో 3 పోస్టులు ఎస్సీ కేటగిరిలకు కేటాయించాలన్న నిబంధనల ఉన్నట్లు, 2, 7, 16 నెంబర్ల కింద తమకు పోస్టులు కేటాయించకుండా అన్యాయం చేశారని ఎస్సీ కేటగిరి సిబ్బంది ఆరోపిస్తున్నారు. ఎస్సీ కేటగిరిలకు బదులుగా ఇతర వర్గాల వారికి ఉద్యోగోన్నతి కల్పించారని వాపోతున్నారు. ఇదేమని సంబంధిత అధికారులను అడిగితే ఇదివరకే పనిచేస్తున్న ఏఈఓల్లో 24 మంది ఎస్సీ కేటగిరిల ఉద్యోగులు ఉన్నందున 17 శాతం కోటా ఇప్పటికే పూర్తైందని సమాధానం ఇచ్చారని బాధిత సిబ్బంది ఆవేదన వ్యక్తం చేశారు. ఇదివరకే పనిచేసే ఏఈఓల జాబితాతో తమకు సంబంధం లేదని, వీఏఏల నుంచి ఏఈఓల ఉద్యోగోన్నతిలో తమ కోటా మేరకు పోస్టులు కేటాయించాలని కోరుతున్నారు. గతంలో ఇష్టారాజ్యంగా రోస్టర్ పాటించడం ద్వారా తమకు అన్యాయం జరిగిందని పేర్కొన్నారు.

మహిళా ఉద్యోగుల బాధ్యత యాజమాన్యానిదే

పోష్ చట్టంపై అవగాహన సదస్సులో డీఎల్ఎస్ఏ కార్యదర్శి



మాట్లాడుతున్న డీఎల్ఎస్ఏ కార్యదర్శి

అనంతపురం క్రైం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): మహిళలు పనిచేసే చోట ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత యాజమాన్యాలపైనే ఉందని జిల్లా న్యాయసేవాధికార సంస్థ(డీఎల్ఎస్ఏ) కార్యదర్శి, సివిల్ కోర్టు న్యాయాధికారి శివప్రసాద్ యాదవ్ అన్నారు. కార్యాలయాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక(పోష్)చట్టం-2013పై న్యాయసేవాసదన్‌లో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీఎల్ఎస్ఏ కార్యదర్శి, శాశ్వత లోక్‌అదాలత్ చైర్మన్ శ్రీనివాసరావు హాజరయ్యారు. న్యాయాధికారి శివప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ మహిళలపై తోటి ఉద్యోగులు, వారి పైఅధికారులు అనుచితంగా ప్రవర్తిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మహిళలు తాము చేసే ఉద్యోగానికే పరిమితం కాకుండా లోకజ్ఞానాన్ని పెంచుకోవాలన్నారు. శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ దైనందిన జీవితంలో ప్రజాసేవలందించే సంస్థల నుంచి ఎదుర్కొనే సమస్యలను పరిష్కరించుకోవడానికి శాశ్వత లోక్ అదాలత్‌ను ఆశ్రయించవచ్చన్నారు. విద్య,వైద్యం, బీమా, బ్యాంకింగ్, రవాణా, తాగునీరు, శానిటేషన్, గృహనిర్మాణం, జాతీయ ఉపాధి హామీ, టెలికాం సేవలు వంటి ప్రజా ప్రయోజన సేవల సమస్యలలో రూ.కోటి దాకా పరిహారం ఎలాంటి ఖర్చు లేకుండా పొందే అవకాశం ఉందన్నారు. ఐసీడీఎస్ పీడీ శ్రీదేవి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని కార్యాలయాల్లో అంతరంగిక ఫిర్యాదు కమిటీలను ఏర్పాటు చేయాలని, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఆన్‌లైన్‌లో షి-బాక్సు వినియోగించి ఫిర్యాదులు చేయవచ్చని, 90రోజుల్లో పరిష్కారం లభిస్తుందన్నారు. మహిళలు అపత్కాలంలో 181 నెంబర్‌కు ఫోన్ చేయవచ్చన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు హరికృష్ణ, పద్మజ, వన్‌స్టాప్ సెంటర్ సఖి మేనేజర్ శాంతామణి, గృహహింస నిరోధక చట్టం సోషల్ కౌన్సిలర్ ఉమాదేవి, లీగల్ కౌన్సిలర్ నర్మద, విద్యాశాఖ తరఫున శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

మత్తులో మునిగాడా..?

హెచ్చెల్సీలో తేలిన మృతదేహం

స్నేహితులతో కలిసి మద్యపానం

కాలువ దాటుతూ.. కనుమరుగు

అనంతపురం క్రైం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): బుడ్డప్పనగర్‌కు చెందిన ధనుంజయ(33) మృతదేహం బుధవారం హెచ్చెల్సీ నీటిలో తేలింది. అనంతపురం రూరల్ మండలం నాగిరెడ్డిపల్లి పంచాయతీ పరిధిలోని పావురాల గుట్ట సమీపంలో అతని మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. ధనుంజయ మంగళవారం సాయంత్రం హెచ్చెల్సీ నీటిలో గల్లంతయ్యాడు. మృతుడు సెకండ్ హ్యాండ్ కార్ల వ్యాపారం చేసేవాడు. స్నేహితులు అస్లామ్, హర్షవర్ధన్, రియాజ్‌తో కలిసి మంగళవారం ఉదయం 11గంటలకు ద్విచక్ర వాహనాల్లో బయటకు వెళ్లాడు. అందరూ కలిసి వడియంపేట సమీపంలో మద్యం సేవించారు. పావురాల గుట్ట సమీపంలోని హెచ్చెల్సీ వద్ద బ్రిడ్జిపై కూర్చుని మధ్యాహ్నం 3 గంటల సమయంలో మరోసారి మద్యం సేవించారు. నగరంలోని ఓ షాపింగ్ మాల్‌లో పనిచేస్తున్న తన భార్యను ఇంటి వద్ద డ్రాప్ చేసి వస్తానని సాయంత్రం 5 గంటల సమయంలో అస్లాం వెళ్లిపోయాడు. మిగిలిన ముగ్గురూ అక్కడే ఉండిపోయారు. కాసేపటికి ధనుంజయ కాలువలోకి దిగి.. అవతలి గట్టుకు చేరుకున్నాడు. తిరిగి ఇటువైపు వచ్చే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో నీటి వేగానికి మునిగిపోయాడు. ఈ విషయాన్ని అతని స్నేహితులు పోలీసులకు తెలియజేశారు. నాలుగో పట్టణ ఎస్ఐ రాంప్రసాద్ సిబ్బందితో కలిసి వెళ్లి గాలించారు. ధనుంజయ మృతదేహం బుధవారం ఉదయం లభ్యమైంది. ధనుంజయ కుటుంబ సభ్యులు అతని స్నేహితులపై అనుమానం వ్యక్తం చేస్తున్నారు. భార్య భువనేశ్వరి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం అనంతరం మృతికి కారణమేమిటో తెలుస్తుందని పోలీసులు చెబుతున్నారు. ధనుంజయకు కూతురు భవిష్య, కుమారుడు కౌశిక్ ఉన్నారు.

పోసానిపై ఎస్పీకి ఫిర్యాదు



ఎస్పీకి ఫిర్యాదు చేస్తున్న తెలుగు యువత నాయకులు

అనంతపురం అర్బన్, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): టీటీడీ బోర్డు చైర్మన్ బీఆర్ నాయుడుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన పోసాని కృష్ణమూరళీపై చర్యలు తీసుకోవాలని తెలుగు యువత నాయకులు ఎస్పీ జగదీష్‌ను కోరారు. తెలుగు యువత నాయకులు లక్ష్మీనరసింహ, నాగభూషణం, నాగరాజు, టీఎన్ఎస్ఎఫ్ నాయకుడు బండి పరశురాం బుధవారం డీపీఓలో ఎస్పీని కలిశారు. హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా మాట్లాడిన పోసానిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

హెచ్చెల్సీ మరమ్మతుల కోసం జోలె పడతా

- జేసీ ప్రభాకర్ రెడ్డి



రైతులతో మాట్లాడుతున్న జేసీ ప్రభాకర్ రెడ్డి

నార్పల/పుట్లూరు, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): పుట్లూరు నుంచి తుంపెర డీప్‌కట్ వరకు ఉన్న హెచ్చెల్సీ మరమ్మతులకు అవసరమైన డబ్బులను జోలె పట్టి సేకరిస్తానని తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. పుట్లూరు నుంచి తుంపెర డీప్ కట్‌వరకూ ఆయన బుధవారం పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ మన రాష్ట్రంలో యువతకు వ్యవసాయమే ప్రధాన ఆధారంగా మారబోతోందన్నారు. సాగు, తాగు నీరు లేకుంటే జన జీవనం కష్టం అవుతుందన్నారు. డీప్ కట్ గేట్ మరమ్మతుల కోసం రూ.మూడు లక్షలు ఖర్చు అవుతుందని, దీన్ని భరించడానికి ఏ రైతు ముందుకు రావటం లేదన్నారు. పంజాబ్ రాష్ట్రంలో రైతులు కాలువ మరమ్మతులు సొంత డబ్బులతో చేసుకుంటారని, అలాగే ఇక్కడ మన రైతులు చేసుకోవాలన్నారు. నీరు తగ్గిన తరువాత కాలువ మరమ్మతుల కోసం ప్రతి రైతు వద్దకు జోలె పట్టుకుని వస్తానన్నారు. తెలంగాణలో మహి ళలు కోళ్ల ఫారాలు పెట్టుకొని డబ్బులు సంపాదిస్తున్నారని మనరాష్ట్రంలో కూడా మహిళలు కోళ్లను పెంచుకొని ఆదాయ వనరులు పెంచుకోవాలన్నారు.

నేటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

అనంతపురం విద్య, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గురువారం నుంచి ఈ నెల 20 వరకూ నిర్వహించనున్నట్లు ఉమ్మడి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి రమ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా కేంద్ర గ్రంథాలయంతోపాటు, ఉమ్మడి జిల్లాలోని అన్ని శాఖా గ్రంథాలయాల్లో ఘనంగా వేడుకలు నిర్వహించాలని సూచించారు. ఈ నెల 14న బాలల దినోత్సవం, ప్రారంభ వేడుకలు, 15న పుస్తక ప్రదర్శన, పుస్తక పఠనప్రాముఖ్యత, 16న గ్రంథాలయ ఉద్యమాల్లో పాల్గొన్న ప్రముఖుల స్మరణ, 17న కవి సమ్మేళనాలు, సెమినార్లు, 18న విద్యార్థులకు పలు రకాల పోటీలు, 19న మహిళలకు పోటీలు, 20న డిజిటల్ లైబ్రరీపై అవగాహన కార్యక్రమాలు ఉంటాయని ఆమె తెలిపారు.

కరువు మండలాల్లో పంట నష్టంపై సర్వే

అనంతపురం అర్బన్, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): ఈ ఏడాది ఖరీఫ్‌లో కరువు ప్రాంతాలుగా ప్రకటించిన ఏడు మండలాల్లో పంటనష్టంపై సర్వే చేయాలని ప్రభుత్వం నుంచి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయా నికి బుధవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. జిల్లాలోని నార్పల, అనంతపురం, విడపనకల్లు, యాడికి, గార్లదిన్నె, బుక్కరాయసముద్రం, రాప్తాడు మండలాల్లో రైతుల వారిగా పంటనష్టం వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. ఈనెల 19లోగా పంటనష్టం వివరాలు నమోదు చేయాలని, 20 నుంచి 25 వరకు రైతు సేవా కేంద్రాల్లో పంటనష్టం వివరాలతో కూడిన జాబితాలు ప్రదర్శించాలని ఆదేశించారు. ఆ జాబితాపై రైతుల నుంచి అభ్యంతరాలు స్వీకరించి, వాటినిపై విచారించి, ఈనెల 28 పంటనష్టం జాబితాను విడుదల చేయనున్నారు. కరువు మండలాల్లో పంటనష్టపోయిన రైతులకు పరిహారం అందజేస్తారు. ఒక్కో రైతుకు గరిష్ఠంగా 2 హెక్టార్ల వరకు ఇన్‌పుట్ సబ్సిడీ వర్తింపజేస్తారు. హెక్టారుకు వేరుశనగ, పత్తి రూ.17వేలు, మొక్కజొన్న రూ.12500, కంది, మినుము, పెసర, ఉలవ పంటలకు రూ.10వేలు, జొన్న, సజ్జ, రాగి, ఆముదం, కొర్ర రూ.8500లు పంట నష్టపరిహారాన్ని వర్తింపజేయనున్నారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు కరువు మండలాల్లో పంటనష్టం వివరాలు సేకరించాలని అధికారులను జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ ఆదేశించారు.

స్కూళ్లలో ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేయాలి

కలెక్టర్‌కు ఏపీఎస్ఈఏ నాయకుడి వినతి



కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న విజయ్ భాస్కర్

అనంతపురం విద్య, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు అపార్ జనరేషన్ కోసం స్కూళ్లలో ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఏపీ స్టేట్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నల్లపల్లి విజయ్ భాస్కర్ కలెక్టర్‌ను కోరారు. ఈమేరకు ఆయన బుధవారం కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందించారు. జాతీయ నూతన విద్యావిధానంలో భాగంగా విద్యార్థులందరికీ అపార్ అమలు చేస్తున్నారన్నారు. అయితే అపార్ నమోదుకు విద్యార్థి పాఠశాల రికార్డులు, యూ-డైస్ వివరాలు ఒకే రకంగా ఉన్నప్పటికీ ఆధార్ కార్డులో మరోరకంగా ఉండటంతో సమస్యలు ఏర్పడుతున్నాయన్నారు. ఆధార్‌లో మార్పుల కోసం గ్రామాల్లో తగినన్ని కేంద్రాలు లేకపోవడం వల్ల తల్లిదండ్రులు అవస్థలు పడుతున్నారన్నారు. స్కూళ్లలో 60 శాతం మంది విద్యార్థుల ఆధార్ కార్డులు సరిగ్గా లేవన్నారు. ఈ సమస్య పరిష్కారానికి స్కూళ్లలో ఆధార్ క్యాంపులు పెట్టాలని కోరారు.

జాతీయ సాఫ్ట్ టెన్నిస్ పోటీలకు జిల్లా క్రీడాకారులు



ఎంపికైన క్రీడాకారులతో డీఈఓ, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి

అనంతపురం క్లాక్‌టవర్, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): జాతీయ సాఫ్ట్ టెన్నిస్‌పోటీలకు జిల్లా క్రీడాకారులు ఎంపికయ్యారు. ఇటీవల పులివెందులలో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి సాఫ్ట్ టెన్నిస్ పోటీల్లో పాల్గొన్న జిల్లా క్రీడాకారులు అత్యుత్తమ ప్రదర్శనతో జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన క్రీడాకారుల్లో జ్ఞానేశ్వర్‌రెడ్డి, సంహిత, కిరణ్మయి ఉన్నారు. వీరు డిసెంబరులో మధ్యప్రదేశ్‌లో జరిగే జాతీయ స్థాయి సాఫ్ట్‌టెన్నిస్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరఫున పాల్గొంటారు. ఎంపికైన క్రీడాకారులను డీఈఓ ప్రసాద్‌బాబు, ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి సుగుణమ్మ, ఏడీ నాగరాజు అభినందించారు.

ఉద్యోగాలకు 57మంది ఎంపిక



ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులు

అనంతపురం క్లాక్‌టవర్/రూరల్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్-సీడాప్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక రామ్‌నగర్‌లోని నలంద డిగ్రీ కాలేజీలో బుధవారం జాబ్‌మేళా నిర్వహించారు. ఈమేళాలలో యాక్సిస్‌బ్యాంకు 16మంది, సీఎస్ఆర్ అసోసియేట్స్ 18, జారికార్ట్ కంపెనీ 5, ఐఐఎఫ్ఎల్ 11, క్రెడిట్ యాక్సెస్ గ్రోమోర్‌కు ఏడుగురు మొత్తం 57మంది అభ్యర్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి ప్రతాప్‌రెడ్డి, నలంద కళాశాల యాజమాన్యం కేబీ చౌదరి, భువనేశ్వరప్రసాద్ సీడాప్ నారాయణస్వామి నియామకపత్రాలు అందజేశారు.

చీనీ కాయలు టన్ను రూ.33వేలు



అనంతపురం రూరల్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): అనంతపురం వ్యవసాయ మార్కెట్‌లో బుధవారం చీనీకాయలు టన్ను గరిష్ఠంగా రూ.33,190లు, కనిష్ఠంగా రూ.14వేలు, సరాసరి రూ.25వేలుతో అమ్ముడుపోయినట్లు మార్కెట్ ఎంపిక శ్రేణికార్యదర్శి గోవిందు తెలిపారు. మార్కెట్‌కు మొత్తం 53 టన్నుల చీనీకాయలు వచ్చాయన్నారు.

ప్రభుత్వ ఆధ్వర్యంలో సత్యసాయి శత జయంత్యుత్సవాలు

సీఎం చంద్రబాబు హామీ



సీఎం చంద్రబాబుకు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న రత్నాకర్

పుట్టపర్తి, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): సత్యసాయిబాబా శత జయంత్యుత్సవాలను ప్రభుత్వాధ్వర్యంలో నిర్వహించేందుకు సహకారం అందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హామీ ఇచ్చినట్లు స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి, సత్యసాయి సెంట్రల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్ పేర్కొన్నారు. మంత్రి సత్యకుమార్ యాదవ్, మాజీమంత్రి పల్లె రఘునాథరెడ్డితో కలిసి బుధవారం వారు అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. ఎమ్మెల్యే, రత్నాకర్ మాట్లాడుతూ.. ఈనెల 22, 23 తేదీల్లో నిర్వహించే సత్యసాయిబాబా 99వ జయంత్యుత్సవాల్లో పాల్గొనాలని కోరారు. వచ్చే ఏడాది నిర్వహించే శతజయంత్యుత్సవాలకు ప్రభుత్వ పరంగా నిర్వహించేందుకు సహకారం అందించాలని సీఎంను కోరారు. చంద్రబాబు మాట్లాడుతూ.. జిల్లా యంత్రాంగంతో సంప్రదించి అధికారికంగా వేడుకలు నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పుట్టపర్తిని ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా మరింత అభివృద్ధి చేసేందుకు సహకరించాలని కోరగా.. ముఖ్యమంత్రి ఓకే చెప్పినట్లు వారు తెలిపారు. అనంతరం మంత్రి నారా లోకేశ్‌ను కలిసి సత్యసాయి జయంతి వేడుకలకు ఆహ్వానం కలిపారు.

తగ్గిన టమోటా ధరలు

అనంతపురం రూరల్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): కక్కలపల్లి మార్కెట్‌లో కిలో టమోటా గరిష్ఠంగా రూ.20తో అమ్ముడుపోయాయి. మార్కెట్‌కు బుధవారం 1275 టన్నుల టమోటాలు వచ్చాయి. కిలో సరాసరి ధర రూ.15, కనిష్ఠ ధర రూ.10 పలికాయి.



ఎండిన ఆశలు..!

వరి పంటకు సుడిదోమకాటు

వంద ఎకరాల్లో దెబ్బతిన్న పైర్లు

లక్షల్లో ఆస్తినష్టం

రైతుల గగ్గోలు



వెంకటగిరిపాళ్యం వద్ద తెగుళ్లతో ఎండిపోయిన వరి పంట

పెనుకొండ రూరల్, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): వరి రైతులు రూ.వేలు పెట్టుబడి పెట్టి పంటలు సాగుచేశారు. కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చారు. దిగుబడి కూడా ఆశాజనకంగా వచ్చే అవకాశం ఉండడంతో అన్నదాత ఆనందానికి అవధుల్లేవు. వారం, పది రోజుల్లో పంట కోయాల్సి ఉంది. దిగుబడి అమ్ముకుని, అప్పుల నుంచి కాస్త ఉపశమనం పొందుదామని రైతులు ఆశించారు. ఇంతలోనే వారి ఆశలు అడియాసలయ్యాయి. కంటికి రెప్పలా కాపాడుకున్న పైరు కళ్ల ముందే నిలువునా ఎండిపోయింది. పంటను సుడిదోమ ఆశించింది. దీంతో పైర్లు ఎండిపోయాయి. దిగుబడి దక్కకుండా పోయింది. సర్వం నష్టపోయామని అన్నదాతలు కన్నీళ్లు పెట్టుకుంటున్నారు.

సర్వం.. నష్టం..

ఖరీఫ్ సీజన్‌లో మండలంలోని వెంకటగిరిపాళ్యం గ్రామానికి చెందిన రైతులు చెరువు కట్టకింద దాదాపు వంద ఎకరాల్లో బీపీటీ రకం వరి వంగడాన్ని సాగుచేశారు. ఎకరాకు రూ.40వేలదాకా పెట్టుబడి పెట్టారు. వారం, పది రోజుల్లో పంట కోతలు చేపట్టాల్సి ఉంది. ఈ సమయంలో పంటను సుడిదోమ వైరస్ ఆశించింది. పైరు నిలువునా ఎండిపోతోంది. దీంతో రైతులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. చేతికందే పంట వైరస్ కారణంగా నష్టపోయామని వారు వాపోతున్నారు. పెట్టుబడి కూడా దక్కదనీ, మరిన్ని అప్పులు మూటగట్టుకుంటున్నామని ఆవేదన చెందుతున్నారు.



పెట్టుబడి కూడా కోల్పోయాం

రెండెకరాల్లో రూ.80వేలు ఖర్చుచేసి వరి సాగుచేశా. పది రోజుల్లో పంట కోయాల్సి ఉంది. సుడిదోమ దెబ్బకు పైరు రోజురోజుకీ ఎండిపోతోంది. ఏటా ఎకరాకు 40 క్వింటాళ్ల దిగుబడి వచ్చేది. ప్రస్తుతం సుడిదోమకాటు వైరస్‌తో పూర్తిగా నష్టపోతున్నాం. పెట్టుబడి కూడా దక్కదు.

- అశ్వత్థరెడ్డి, వెంకటగిరిపాళ్యం

పూర్తిగా నష్టపోయాం

మూడెకరాల్లో ఖరీఫ్ సీజన్‌లో వరి సాగుచేశా. ఎకరాకు రూ.40వేలు పెట్టుబడి పెట్టా. వారం రోజుల్లో పంట కోత కోయాల్సి ఉంది. సుడిదోమ వైరస్ సోకడంతో పంటంతా ఎండిపోయి, సర్వం నష్టపోయా.

-నారాయణ, వెంకటగిరిపాళ్యం





వరికాండంలో పరిశీలిస్తున్న శాస్త్రవేత్త రామసుబ్బయ్య

గాలి, వెలుతురు లేకనే.. సుడిదోమ వ్యాప్తి

వరిపైరుకు గాలి, వెలుతురు అందకనే సుడిదోమ ఆశించింది. ఎండుదశలో ఉన్న పంటకు మొదలు వరకు కాలిబాట ఏర్పాటుచేసి, పినాకులస్ ట్రూపస్, ట్రైమటోజెన్ మందులను పిచికారీ చేసుకోవాలి.

-రామసుబ్బయ్య, వ్యవసాయ శాస్త్రవేత్త

చివరి వీడ్కోలు

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

భార్య, ముగ్గురు పిల్లలతో ఆనందంగా సాగిపోతున్న కుటుంబం. భూములు లేకపోయిన ఉన్నదాంట్లోనే తృప్తిగా బతుకుతున్న ఆ కుటుంబంలోకి ఐదేళ్ల కిందట బోన్ కేన్సర్ మహమ్మారి ప్రవేశించింది. దీంతో ఆ కుటుంబం అల్లాడిపోయింది. కుమారుడికి సోకిన బోన్ కేన్సర్ చికిత్స కోసం దాచుకున్న సొమ్ముతో పాటు అందిన చోటల్లా శక్తికి మించి ఆ తండ్రి అప్పులు చేశాడు. రోగం నయం కాకపోగా అప్పులు కుప్పగా మారాయి. గొర్రెలవ్యాపారం చేసుకునే తాను దాదాపు రూ.10 లక్షల అప్పు ఎలా తీర్చేదంటూ కుంగిపోయాడు. ఈక్రమంలోనే పుట్టిన బిడ్డలను కడసారి చూసుకుని, ఈ జీవితానికి వీడ్కోలంటూ బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ సంఘటన యాడికి మండలంలోని ఓబులాపురం గ్రామంలో జరిగింది.



పండరీనాథ్ (ఫైల్)

యాడికి, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): అప్పుల బాధ తాళలేక ఓబులాపురం గ్రామానికి చెందిన పండరీనాథ్ (40) మంగళవారం రాత్రి ఆత్మహత్య చేసుకున్నట్లు సీఐ ఈరన్న తెలిపారు. యాడికి మండలం ఓబులాపురం గ్రామానికి చెందిన పండరీనాథ్ గొర్రెల వ్యాపారం ద్వారా కుటుంబాన్ని పోషించుకునేవాడు. ఈయన కుమారుడు రాహుల్ బోన్ కేన్సర్‌తో బాధపడుతున్నాడు. వివిధ ఆస్పత్రుల్లో చికిత్స చేయించాడు. వ్యాధి నయం కాలేదు. కుమారుడి చికిత్స కోసం సుమారు రూ.10లక్షల వరకు అప్పు చేశాడు. అయితే చేసిన అప్పులు ఎలా తీర్చాలోనని తరచూ బాధపడుతుండేవాడు. మంగళవారం రాత్రి తన కుమార్తె చదువుతున్న కేజీబీవీ వద్దకు వెళ్లాడు. కుమార్తెతో మాట్లాడాడు. అక్కడి నుంచి సమీపంలో ఉన్న ఈద్గా వద్ద విషద్రావకం తాగాడు. అనంతరం ఫోన్ ద్వారా కుటుంబ సభ్యులకు ఈవిషయం తెలిపాడు. వారు వచ్చి పండరీనాథ్‌ను యాడికి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం తాడిపత్రికి తరలించారు. తాడిపత్రిలో చికిత్స పొందుతూ పండరీనాథ్ మృతి చెందాడు. పండరీనాథ్ భార్య మీనా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కాగా మృతుడికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.

చనిపోయిన మూడు రోజులకు పోస్టుమార్టం



జ్యోతిరబీదాస్ (ఫైల్)

గోరంట్ల, నవంబరు13(ఆంధ్రజ్యోతి): స్థానిక రాజీవ్ కాలనీకి చెందిన గర్భిణి జ్యోతిరబీదాస్ (23) మృతి చెందిన మూడు రోజులకు బుధవారం పోస్టుమార్టం నిర్వహించారు. పశ్చిమబెంగాల్‌లోని దీరజ్ జిల్లా ఫతేపూర్‌కు చెందిన ఆకున్‌సాబ్ కుమార్తె జ్యోతిరబీదాస్. అదే జిల్లాకు చెందిన బిస్వాస్ నాలుగేళ్లుగా గోరంట్లలో మొలల వైద్యుడిగా చికిత్సలు చేస్తున్నారు. ఆరునెలలక్రితం జ్యోతిరబీదాస్‌ను పెళ్లి చేసుకుని, రాజీవ్‌కాలనీలో నివసముంటుండేవారు. ఆమె మూడునెలల గర్భిణి. ఈనెల 10న బాత్‌రూమ్‌లో పడిందని గోరంట్ల ఆస్పత్రికి తీసుకొచ్చారు. అనంతరం హిందూపురం తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందిన విషయం తెలిసిందే. హిందూపురం ఆసుపత్రి వైద్యులు పరీక్షించి, అనుమానాస్పద స్థితిలో మృతిచెందినట్లు భావించి, పోలీసులకు సమాచారం అందించారు. పురం మార్చురీలో ఆమె దేహాన్ని ఉంచారు. ఆమె తల్లిదండ్రులకోసం ఎదురుచూసినా వారు రాలేదు. దీంతో సీఐ శేఖర్, తహసీల్దార్ మారుతి ఆధ్వర్యంలో ఆమె మృతదేహానికి బుధవారం పోస్టుమార్టం నిర్వహించారు. పోస్టుమార్టం నివేదిక ఆధారంగా దర్యాప్తు చేపడతామని సీఐ తెలిపారు.

రివర్స్ చేస్తుండగా బావిలో పడ్డ ఆటో



అదుపుతప్పి బావిలో పడ్డ ఆటో, స్వల్పంగా గాయపడ్డ డ్రైవర్ మల్లి

యాడికి, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): రివర్స్ చేసుకుంటుండగా ఆటో అదుపుతప్పి బావిలో పడిన సంఘటన కొట్టాలపల్లి గ్రామంలో బుధవారం జరిగింది. ఈ సంఘటనలో ఆటో డ్రైవర్ మల్లి స్వల్పంగా గాయపడ్డాడు. స్థానికులు తెలిపిన మేరకు యాడికి గ్రామానికి చెందిన మల్లి నడుపుకుంటూ జీవిస్తున్నాడు. కొట్టాలపల్లి గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ఇంటినిర్మాణం కోసం ఆటోలో ఇనుపకడ్డీలను యాడికి నుంచి తీసుకువెళ్లాడు. కడ్డీలను దింపి ఆటోను రివర్స్ చేసుకుంటుండగా అదుపుతప్పి పక్కనే ఉన్న బావిలో పడింది. అయితే ఆటోడ్రైవర్ మల్లి చాకచక్యంగా అందులోంచి దూకేశాడు. స్వల్పంగా గాయపడిన మల్లిని యాడికిలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.

కోర్టు ద్వారా ఇల్లు చేరిన తల్లి

- బాగా చూసుకోవాలి: న్యాయాధికారి



వృద్ధురాలిని కుటుంబ సభ్యులకు అప్పజెబుతున్న కోర్టు సిబ్బంది

కదిరి లీగల్, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): కన్నకొడుకు బస్టాండులో వదిలేసిన తల్లి కథ సుఖాంతమై ఇల్లు చేరింది. కోర్టు ద్వారా ఆ తల్లిని కుటుంబ సభ్యులకు బుధవారం అప్పగించారు. 75 ఏళ్ల వృద్ధురాలు భూక్యా లక్ష్మీబాయిని ఈనెల 9న సోమందేపల్లి బస్టాండులో కుటుంబ సభ్యులు వదిలి వెళ్లిన విషయం విదితమే. అన్నం తీసుకొస్తానని చెప్పి కుమారుడు.. ఆ తల్లిని వదిలేసి వెళ్లాడు. ఆటోడ్రైవర్ హరి ద్వారా వెలుగుచూసిన ఈ ఘటన సర్వత్రా చర్చనీయాంశమైంది. సోమందేపల్లి ఎస్‌ఐ రమేష్‌బాబు.. వృద్ధురాలి వివరాలను తెలుసుకున్నారు. అమడుగూరులో నిర్వహిస్తున్న శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమంలో చేర్పించారు. ఈ విషయంపై జిల్లా న్యాయాధికారులు కూడా స్పందించారు. వృద్ధాశ్రమ నిర్వాహకురాలు అరుణజ్యోతి.. కదిరి మండలం న్యాయాధికార సేవా సంస్థ చైర్మన్‌కు లేఖ రాశారు. అప్పటికే తన రెండో కుమారుడు గణపతినాయక్, అల్లుడు శ్రీనివాస్‌నాయక్, కూతురు ప్రమీలాబాయి, కోడలు వరలక్ష్మీబాయి.. వృద్ధురాలిని తీసుకెళ్లడానికి ముందుకొచ్చారు. న్యాయాధికారుల ఆదేశాలు, వృద్ధాశ్రమ నిర్వాహకుల వినతితో వృద్ధురాలిని బుధవారం న్యాయాధికారి జయలక్ష్మి ఎదుట హాజరు పరిచారు. కుటుంబసభ్యులను న్యాయాధికారి మందలించడమే కాక ఆమె యోగక్షేమాలను బాగా చూసుకోవాలని సూచించారు. నలుగురు పిల్లలు కలిసి తల్లిని పోషించలేరా అని మండిపడ్డారు. 'రోడ్డుపై వదిలేసి పోతారా.. మానవత్వం ఉందా' అంటూ మందలించారు. బాగా చూసుకుంటామని కొడుకు గణపతినాయక్, అల్లుడు శ్రీనివాస్‌నాయక్ అంగీకార పత్రాన్ని కూడా కోర్టుకు ఇచ్చారు. ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని న్యాయాధికారి హెచ్చరించారు. అనంతరం వృద్ధురాలు లక్ష్మీబాయిని కుటుంబ సభ్యులు సొంతూరు కొత్తచెరువు మండలం కొడపగానిపల్లికి తీసుకెళ్లారు.

రిజర్వాయరుకు 878 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

బెళుగుప్ప, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని జీడిపల్లి రిజర్వాయరుకు 878 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తున్నట్లు బుధవారం హంద్రీనీవా అధికారులు తెలిపారు. ఇన్‌ఫ్లో ప్రస్తుతం 878 క్యూసెక్కులు ఉండగా, ఔట్‌ఫ్లో కింద హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్-2కు 982 క్యూసెక్కులు వెళుతున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం రిజర్వాయరులో 1.581 టీఎంసీల నీరు నిల్వ వున్నట్లు తెలిపారు.

వైభవంగా తెప్పోత్సవం



శింగనమల చెరువులో వేడుక



శింగనమల, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): స్థానిక శ్రీరంగరాయ చెరువులో బుధవారం రాత్రి గ్రామదేవతల తెప్పోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. శింగనమల చెరువులో ప్రతి ఏటా కార్తీక మాసంలో తెప్పోత్సవాన్ని నిర్వహిస్తారు. గ్రామదేవతలు ఆత్మాసీతారాములు, గోల్కొండ వెంకటరమణ భూదేవి, పార్వతీపరమేశ్వరులు, నగరేశ్వరి అమ్మవారు, దుర్గాంజనేయస్వామి విగ్రహాలను మత్స్యకారులు ఏర్పాటు చేసిన పెద్ద తెప్పపై ఆశీనులను గావించారు. ప్రత్యేక అలంకరణలు, విద్యుత్ కాంతులతో మెరిసిపోతున్న ఈ తెప్పను చూసేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఎమ్మెల్యే బండారు శ్రావణి కుటుంబసభ్యులు గంగపూజ చేశారు.

మాకూ ఉద్యోగం ఇవ్వండి

జిల్లా వ్యవసాయ అధికారికి ఎంపీఈఓల వినతి

అనంతపురం అర్బన్, నవంబరు13(ఆంధ్రజ్యోతి): తమకు తిరిగి జిల్లాలో ఎంపీఈఓలుగా ఉద్యోగ అవకాశం కల్పించాలని జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మకు పలువురు బాధిత ఎంపీఈఓలు విన్నవించారు. ఉమ్మడి జిల్లాకు చెందిన పలువురు బాధిత ఎంపీఈఓలు జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయంలో బుధవారం ఆమెను కలిసి తమ గోడుకు వెల్లబోసుకున్నారు. వైసీపీ పాలనలో అవసరం లేకపోయినా తమను ఓడీపై చిత్తూరు జిల్లాకు పంపారని, పలు కారణాలతో కొందరు ఉమ్మడి చిత్తూరులో ఉద్యోగం చేయకపోవడంతో అప్‌స్కాండ్‌లో ఉన్నట్లు చూపారని, మరికొందరికి ఉద్యోగం నుంచి తొలగిస్తున్నట్లు నోటీసులు ఇచ్చారన్నారు. వాస్తవంగా కొందరికి ఓడీపై చిత్తూరుకు వెళ్లాలని ఉత్తర్వులు కూడా ఇవ్వలేదని ఆమె దృష్టికి తీసుకువెళ్లారు.

చిత్తూరులో పనిచేస్తున్న సమయంలో మెటర్నిటీ సెలవుల్లో వెళ్లిన కొందరిని తిరిగి అక్కడి అధికారులు ఉద్యోగంలో చేర్చుకోలేదన్నారు. వ్యవసాయ శాఖలో సిబ్బంది క్రమబద్ధీకరణ నేపథ్యంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలోనైనా ఉద్యోగాలు కోల్పోయిన తమకు తిరిగి జిల్లాలో ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరారు. ఇందుకు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి స్పందిస్తూ ప్రస్తుతం ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పనిచేస్తున్న ఎంపీఈఓల ఓడీలు రద్దు చేసిన నేపథ్యంలో వారికి మాత్రమే జిల్లాలో తిరిగి పోస్టింగ్‌లు ఇచ్చేందుకు అవకాశం ఉందన్నారు. మీ సమస్యను రాష్ట్ర ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళతానని, తన పరిధిలోని ఏమి లేదని స్పష్టం చేశారు.

జోరుగా జూదం

ధర్మవరం డివిజన్‌లో యథేచ్ఛగా నిర్వహణ

రహస్య స్థావరాలు ఏర్పాటు చేసుకుని పేకాట

చేతులు మారుతున్న లక్షలాది రూపాయలు

ఇన్ఫార్మర్ల సాయంతో తప్పించుకుంటున్న వైనం



ధర్మవరం, నవంబరు13(ఆంధ్రజ్యోతి): ధర్మవరం సబ్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో జూదం విచ్చలవిడిగా సాగుతోందన్న ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. చాపకింద నీరులా రోజురోజుకీ విస్తరిస్తూ పోలీసులకు సవాల్‌గా మారుతోంది. జూదకేంద్రాల్లో రోజూ లక్షలాది రూపాయలు చేతులు మారుతున్నాయి. పేకాట నిర్వాహకులు తరచూ స్థావరాలను మార్చుతూ గోప్యంగా నిర్వహిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో జూదరులు వస్తున్నట్లు తెలుస్తోంది. వారికి పేకాట నిర్వాహకులు ఫోన్ ద్వారా సమాచారం ఇస్తూ కేంద్రాలకు రప్పిస్తున్నారు. ఎప్పటికప్పుడు స్థావరాలను మార్చుతూ ఆ సమాచారాన్ని ఫోన్ ద్వారా జూదరులకు తెలియజేస్తూ అవసరమైతే లోకేషన్ కూడా షేర్ చేస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో జూదరులు స్థావరాలకు సులభంగా చేరుకుంటున్నారు. పోలీసులు ఎంత రహస్యంగా పక్కా సమాచారంతో దాడులు నిర్వహిస్తున్నా.. ఇన్ఫార్మర్ల ద్వారా తెలుసుకుని జూదగాళ్లు తప్పించుకుంటున్నారు.

ఎక్కడెక్కడ నిర్వహిస్తున్నారంటే..

ధర్మవరం పోలీసు సబ్ డివిజన్ పరిధి పట్టణ శివారు ప్రాంతాలతోపాటు పలు మండలాల్లో జూదం జోరుగా సాగుతోంది. పట్టణంలోని పలు లాడ్జిల్లో కూడా జూదం సాగుతున్నట్లు సమాచారం. ధర్మవరం రూరల్, బత్తలపల్లి, ముదిగుబ్బ, తాడిమర్రి, కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి మండలాల్లో జూదం జోరుగా సాగుతున్నట్లు తెలుస్తోంది. కొందరు దళారులను ఇన్ఫార్మర్లుగా ఏర్పాటుచేసుకుని, నిర్వాహకులు పేకాట ఆడిస్తున్నట్లు సమాచారం. రెండు, మూడు చోట్ల ఇన్ఫార్మర్లను ఏర్పాటు చేసుకుంటున్నారట. పోలీసులు దాడులకు బయల్దేరినా.. ఇన్ఫార్మర్లు రహస్యంగా సమాచారాన్ని చేరవేస్తుండటంతో జూదరులు తప్పించుకుంటున్నారు. దీంతో రోజూ ఆయా ప్రాంతాల్లో స్థావరాలను మార్చుతూ జూదాన్ని కొనసాగిస్తున్నట్లు సమాచారం.

వైసీపీ పాలనలో విచ్చలవిడి

వైసీపీ ఐదేళ్ల పాలనలో సబ్ డివిజన్ పరిధిలో జూదకేంద్రాలు విచ్చలవిడిగా నిర్వహించారన్నది బహిరంగ రహస్యమే. ఆ పార్టీ నేతల కనుసన్నల్లో కొనసాగినట్లు ఆరోపణలు ఉన్నాయి. అప్పట్లో పోలీసులు చూసీచూడనట్లు వ్యవహరించడంతో విచ్చలవిడిగా జూదం సాగింది. తద్వారా అక్రమార్జనను రుచిచూసిన నిర్వాహకులు ప్రస్తుతం కూడా పలు చోట్ల కేంద్రాలను నడుపుతున్నట్లు తెలుస్తోంది. వీటి నిర్వహణలో పలుచోట్ల కొందరు పోలీసు సిబ్బంది.. వారికి సహకరిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. దీంతో పేకాట జోరుగా సాగుతున్నట్లు తెలుస్తోంది.

దాడులు చేస్తున్నా ఆగని జూదం

కూటమి అధికారంలోకి వచ్చాక అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసే దిశగా చర్యలు చేపట్టింది. పోలీసులు కూడా జూదాన్ని పూర్తిగా నియంత్రించే పనిలో నిమగ్నమయ్యారు. ఈ క్రమంలో ఇప్పటికే ధర్మవరం పోలీసు సబ్ డివిజన్ పరిధిలోని పలుప్రాంతాల్లో దాడులు నిర్వహించి, జూదరులను పట్టుకున్నారు. కేసులు నమోదు చేస్తున్నారు. మూడు రోజుల క్రితం ధర్మవరం పట్టణంలోని ఓ లాడ్జిలో పేకాట ఆడుతున్న వైసీపీకి చెందిన 10 మంది జూదరులను అరెస్టు చేసి, వారి నుంచి రూ.59,100 స్వాధీనం చేసుకున్నారు. ధర్మవరంరూరల్ ప్రాంతంలో రాంపురం, సీతారాంపల్లి, తనకంటివారిపల్లి శివార్లు, చెన్నేకొత్తపల్లి మండలంలోని ప్యాదిండి, ఎన్‌ఎస్ గేటు, మేడాపురం పరిసరాల్లో జూదకేంద్రాలపై పోలీసులు దాడులు చేసి, కేసులు కట్టారు. ముదిగుబ్బ మండలంలోని టీఎన్‌పాళ్యం, దొరిగిల్లు ఘాట్‌రోడ్డు, మదిగుబ్బ గ్రామ శివారు, నల్లచెర్లోపల్లి, కనగానపల్లి మండలంలోని దాదులూరు, వేపకుంట, ముద్దలచెరువు, తగరకుంట, తాడిమర్రి మండలంలో తురకవారిపల్లి, దాడితోట, బత్తలపల్లి మండలంలో డి.చెర్లోపల్లి, పత్యాపురం ప్రాంతాల్లో పేకాట శిబిరాలు నిర్వహిస్తుంటారు. వీటిపై కూడా పోలీసులు దాడులు నిర్వహించి, కేసులు నమోదు చేస్తున్నారు.

పేకాటపై కఠిన చర్యలు తీసుకుంటాం



ధర్మవరం సబ్ డివిజన్ పరిధిలో పేకాట ఆడినా, ఆడించినా కఠిన చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే డివిజన్ పరిధిలోని అన్ని మండలాల్లో పేకాట శిబిరాలపై దాడులు నిర్వహించి, కేసులు నమోదు చేస్తున్నాం. రెండోసారి ఎవరైనా దొరికిన నాన్‌బెయిలబుల్ కేసు నమోదు చేసి, రిమాండ్‌కు పంపుతాం. -శ్రీనివాసులు, డీఎస్పీ, ధర్మవరం

ఆంధ్రజ్యోతి SUNDAY CLASSIFIEDS

బంగారం కొనబడును

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ. సంప్ర: 7382114647

AJA- 198467

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారులతో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏపీపీటీ

సంక్షిప్తం

కామారుపల్లిలో పొలం బడి

అనంతపురం రూరల్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కామారుపల్లి, గొలపల్లి ల్లో వ్యవసాయాధికారులు బుధవారం పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల వ్యవసాయ, ఉద్యాన శాఖలు, మైక్రో ఇరిగేషన్ అధికారులు హాజరయ్యారు. గ్రామంలోని జామ పంటను పరిశీలించారు.స్థానిక రైతు సేవా కేంద్రంలో రైతులతో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో ఏఓ శశికళ, ఉద్యాన శాఖ అధికారి రామాంజినేయులు, మైక్రో ఇరిగేషన్ అధి కారి హరిత, ఏఈఓ మురళీకృష్ణ పాల్గొన్నారు.

పోస్టర్ల విడుదల

గార్లదిన్నె, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): స్థానిక గ్రంథాలయంలో గురువారం నుంచి జరగనున్న 57వ గ్రంథాలయ వారోత్సవాల పోస్టర్లను బుధవారం ఆవిష్కరించారు. స్థానిక గ్రంథాలయంలో ఎంపీడీఓ యోగానందరెడ్డి, ఈఓఆర్డీ దామోదరమ్మ, గ్రంథాలయాధికారి శిరీష, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ తదితరులు విడుదల చేశారు.

నేడు టింబక్టు కలెక్టివ్ వార్షికోత్సవం

చెన్నేకొత్తపల్లి, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): టింబక్టు కలెక్టివ్ స్వచ్ఛంద సంస్థ 35వ వార్షిక దినోత్సవాన్ని గురువారం నిర్వహిస్తున్నట్టు ఆ సంస్థ సిబ్బంది బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక చెన్నేకొత్తపల్లిలోని చింతవనం కార్యాలయం ఆవరణంలో ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు వివిధ కార్యక్రమాలు ఉంటాయన్నారు.

వ్యవసాయ కేబుల్ చోరీ

రామగిరి, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన పలువురు రైతుల వ్యవసాయ కేబుల్‌ను మంగళవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. గ్రామానికి చెందిన 13 మంది రైతుల వ్యవసాయ బోర్ల వద్ద ఉన్న 200 మీటర్ల కేబుల్‌ను చోరీ చేశారు. ఒకే రోజే ఇంత మంది రైతుల కేబుల్ చోరీ అవడంతో వారు ఆందో ళన చెందుతున్నారు. దీనిపై రైతులు రామ గిరి పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేశారు.

మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

రామగిరి, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): మండలంలోని మాదాపురానికి చెందిన ఓ వ్యక్తి అక్రమంగా మద్యం తరలిస్తుండగా ఎక్సైజ్ పోలీసులు అరెస్టుచేశారు. అతడు 54 మద్యం ప్యాకెట్లను తీసుకెళ్తూ పోలీసులకు పట్టుపడ్డాడు. చెన్నేకొత్తపల్లి ఎక్సైజ్ పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

ముగ్గురు దొంగల అరెస్ట్

● 21 తులాల బంగారం స్వాధీనం

అనంతపురం క్రైం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : నగరంలోని కృపానంద నగర్‌లో ఉంటున్న ప్రభుత్వ టీచర్ మీనా అజయ్‌కుమార్ ఇంట్లో గతనెలలో జరిగిన చోరీ కేసును టూటౌన్ పోలీసులు ఛేదించారు. గత నెల 28న టీచర్ ఇంట్లో జరిగిన చోరీలో ప్రధాన నిందితుడు బీహార్ రాష్ట్రానికి చెందిన విజయ్ కుమార్ సింగ్. స్థానిక అరవిందనగర్‌లో ఉంటున్నాడు. పచ్చబొట్లు రాస్తూ జీవనం సాగిస్తున్నాడు. టీచర్ కుటుంబంతో అతడి భార్య కుమార్ నైనాకు పరిచయముంది. తరచుగా టీచర్ ఇంటికి వెళ్లేవారు. గత నెల 28న టీచర్ ఇంట్లో 21 తులాల బంగారు నగలున్న బాక్స్‌ను విజయ్‌కుమార్ సింగ్ ఎత్తుకెళ్లాడు. ఆ బంగారాన్ని గార్లదిన్నె మండలం ముకుందాపురానికి చెందిన జెన్నె వన్నూర్ స్వామితో కలిసి ఓ ప్రైవేట్ బ్యాంకులో తాకట్టు పెట్టి డబ్బు తీసుకున్నారు. బాధిత కుటుంబం ఫిర్యాదు మేరకు సీఐ శ్రీకాంత్ విచారణ చేపట్టారు. నిందితులు విజయ్‌కుమార్ సింగ్, కుమార్ నైనా, జెన్నె వన్నూరుస్వామిని అరెస్ట్ చేశారు. సీఐ శ్రీకాంత్, ఎస్ఐ రుషేంద్రబాబు, ఏఎస్ఐ శ్రీనివాసులు, హెచ్‌సీ తిరుపతయ్య, హెచ్‌సీ అమర్, హెచ్‌సీ వేణుగోపాల్, పీసీలు సుధాకర్, సిబ్బందిని ఎస్పీ జగదీష్ అభినందించారు.

దోషికి ఏడాది జైలు శిక్ష

అనంతపురం క్రైం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): తాళాలు పగులగొట్టి ఇళ్లల్లో దొంగతనాలకు పాల్పడిన కేసులో దోషికి ఏడాది జైలు శిక్ష విధిస్తూ అనంతపురం స్పెషల్ మొబైల్ కోర్టు మెజిస్ట్రేట్ సుజన్ కుమార్ తీర్పు వెలువరించారు. అనంతపురం రూరల్ మండలంలోని కొత్తపల్లిలో రెండు ఇళ్లల్లో దొంగతనాలు జరిగాయి. బుక్కరాయసముద్రం పోలీస్‌స్టేషన్‌లో కేసులు నమోదు చేసిన పోలీసులు, నిందితుడు బుస్లే సుభాష్‌ను అరెస్ట్ చేశారు. చార్జిషీట్ వేశారు. నేరం రుజువు కావడంతో నార్పల మండలం చింతవనం కొట్టాలకు చెందిన సుభాష్‌కు స్పెషల్ మొబైల్ కోర్టు మెజిస్ట్రేట్ ఏడాది జైలు శిక్ష విధించారు.

పీడీఎస్ బియ్యం సీజ్

అనంతపురం న్యూటౌన్/రాప్తాడు, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): అక్రమంగా తరలిస్తున్న 261 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పట్టుకున్నట్లు రాప్తాడు సీఎస్‌డీటీ జ్యోతి తెలిపారు. విజిలెన్స్ సీఐ సీఐ జమాల్‌బాషా ఆధ్వర్యంలో అధికారులు బుధవారం రాప్తాడు మండలంలోని స్థానిక మరూరు టోల్‌గేట్ వద్ద తనిఖీలు చేపట్టారు. ఆ మార్గంలో వచ్చిన లారీని ఆపి తనిఖీ చేయగా అందులో 520 బ్యాగులలో (261 క్వింటాళ్లు) పీడీఎస్ బియ్యం తరలిస్తున్నట్లు తెలిసింది. ఆ వాహనాన్ని, బియ్యాన్ని సీజ్ చేసినట్లు సీఎస్‌డీటీ తెలిపారు. అలాగే కర్నూలు జిల్లా డోన్‌కు చెందిన లారీడ్రైవర్ శ్రీనివాసులు, లారీ యజమాని మౌలాలి, బియ్యం యజమాని కర్నూలుకు చెందిన మహాలక్ష్మి ట్రేడర్స్ రైస్‌మిల్ యజమాని దిలీప్ పై కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు సీఐ జమాల్‌బాషా తెలిపారు. సీజ్ చేసిన బియ్యాన్ని రాప్తాడు రెవెన్యూ అధికారులకు అప్పగించామన్నారు. ఈ తనిఖీల్లో డీసీటీఓ సురేష్, రాప్తాడు సీఎస్‌డీటీ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

సాగునీటి సంఘం... ఓటరు జాబితాపై గందరగోళం

● జాబితా పాతదే అంటున్న ఆయకట్టు రైతులు
● సమయమిచ్చామని చెబుతున్న అధికారులు



ముళ్లపొదలతో నిండిన శింగనమల చెరువు ఆయకట్టు

శింగనమల, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): త్వరలో జరగబోమే సాగునీటి సంఘం ఎన్నికల ఓటర్ల జాబితాపై మండలంలో గందరగోళం నెలకొంది. పాత జాబితానే అధికారులు ఉంచారని రైతులు ఆరోపిస్తున్నారు. అయితే ఓటు నమోదుకు సమయం ఇచ్చి నా రైతులెవరూ రాలేదని అధికారులు అంటున్నా రు. దీంతో సాగు నీటి సంఘం ఓటర్ల జాబితాపై గందరగోళం పరిస్థితి ఏర్పడింది. మండలంలో ఇరిగేషన్ శాఖ పరిధిలో ఉన్న శింగనమల చెరువు, సలకంచెరు వు సాగునీటి సంఘాల అధ్యక్షు లు, డైరెక్టర్ల ఎన్ని కలు జరగబో తున్నాయి. ఇప్పటికే ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులు సంబంధిత ఓటర్ల జాబితాను ప్రదర్శించారు. దాని ప్రకారం శింగనమల చెరువు ఆయ కట్టు కింద 2472 మంది రైతులు, సలకం చెరువ ఆయకట్టు కింద 447 మంది రైతులు ఓటర్లుగా ఉన్నారు. అయితే ఓటర్ల జాబి తాలో తమ పేర్లు లేవని ఇంకా చాలా మంది ఆయ కట్టు రైతులు అధికా రులను నిలదీస్తున్నారు. అధికా రులు కేవలం 2015 సంవత్సరం ఓటర్ల జాబితానే ఇచ్చారని నూతనంగా ఎవరినీ చేర్చలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు ప్రదర్శిం చిన పాత జాబితాలో ఎక్కువగా చనిపోయిన వారి పేర్లు, గ్రామంలో లేని పేర్లు ఉన్నా యంటూ అధికా రులతో వాగ్వాదానికి దిగుతున్నారు.

ఐదు రోజులు గడువిచ్చాం : అధికారులు

సాగునీటి సంఘం ఎన్నికల సందర్భంగా శింగనమల, సలకం చెరువుల ఆయకట్టు రైతుల ఓటర్ల జాబితాలను గత నెల 30న ఆయా సచివాల యాలు, తహసీల్దార్ కార్యాలయం నోటీస్ బోర్డులలో ఉంచామని ఇరిగేషన్ అధికారులు చెబుతున్నారు. ఆయా రైతులకు సంబంధించి పొలం సర్వే నంబర్లు విస్తీర్ణంతో జాబితా ప్రదర్శించామంటున్నారు. రైతుల పేర్లలో తప్పులు సరిచేసుకునేందుకు, చనిపోయిన వారి పేరను తొలగిం చేందుకు, కొత్తగా నమోదు చేసుకునేందుకు అక్టోబరు 30 నుంచి నవం బరు 3 వరకు ఐదు రోజులు సమయం ఇచ్చామని తెలిపారు. అయితే రైతులు ఎవరూ దరఖాస్తు చేసు కోలేదని, సమయం దాటిపోయిన తరువాత చాలా మంది రైతులు తమ పేర్లు లేవంటున్నారని అధికారులు చెబుతున్నారు.

నమోదుకు సమయమివ్వాలి



సాగునీటి సంఘం ఎన్నికలకు ఓటర్ల నమోదుకు సమయం పొడిగించాలి. ఓటర్ల నమోదుపై అధికారులు అవగాహన కల్పించకపోవడంతో కొత్తగా ఎవరూ నమోదు చేసుకోలేక పోయారు. అధికారులు స్పందించి ఓటర్ల నమోదుకు సమయం పొడిగించాలి.

● చిన్నప్ప యాదవ్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు

గడువు ఇచ్చాం

సాగునీటి సంఘం ఎన్నికల ఓటర్ల జాబితాను స్థానిక సచివాలయాలు, తహసీల్దార్ కార్యాలయంలో ప్రదర్శించాం. రెవెన్యూ శాఖ అధికారుల సాయంతో పేర్లలో తప్పులు సరిచేసుకునేందుకు, చనిపోయిన రైతుల పేర్లు తొలగించేందుకు, నూతనంగా ఓటు నమోదుకు ఐదు రోజులు సమయం ఇచ్చాం. ఇప్పుడు కొత్త ఓటర్ల నమోదుకు అవకాశం లేదు.

- సాయినాథ్, ఇరిగేషన్ శాఖ జేఈ

డిప్యూటీ స్పీకర్‌కు ఎమ్మెల్యేల శుభాకాంక్షలు



డిప్యూటీ స్పీకర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యేలు

అనంతపురం అర్బన్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : డిప్యూటీ స్పీకర్‌గా ఎన్నికైన రఘురామ కృష్ణం రాజుకు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం శుభాకాంక్షలు తెలిపారు. వారు బుధవారం అమరావతిలో ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

సీఎం చంద్రబాబుకు పూల నాగరాజు కృతజ్ఞతలు



అనంతపురం అర్బన్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : ఆర్టీసీ రీజనల్ చైర్మన్‌గా తనను నియమించినందుకు జడ్పీ మాజీ చైర్మన్ పూల నాగరాజు సీఎం చంద్రబాబు, మంత్రి నారాలోకేశ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం మంగళగిరిలో పార్టీ కేంద్ర కార్యాలయంలో వారిని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.

మంత్రి లోకేశ్‌కు సన్మానం



అనంతపురం అర్బన్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారాలోకేశ్‌ను పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీ నరసింహులు ఘనంగా సన్మానించారు. బుధవారం ఉండవల్లిలోని నారాలోకేశ్‌ను ఆయన క్యాంప్ కార్యాలయంలో కలిశారు. మంత్రికి రేషం మాల వేసి, శాలువ కప్పి సన్మానించారు. భావ నారాయణుడు మగ్గం నేసే చిత్రపటాన్ని అందజేశారు.

చంద్రబాబుతోనే ఎస్సీల సంక్షేమం



రాప్తాడులో కీరాభిషేకం చేస్తున్న టీడీపీ నాయకులు

రాప్తాడు, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలోనే ఎస్సీల సంక్షేమానికి నిధులు మంజూరు అవుతున్నాయని టీడీపీ నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్ర బడ్జెట్‌లో ఎస్సీలకు నిధులు కేటాయించ డంతో బుధవారం రాప్తాడులో టీడీపీ నాయకులు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ముత్యాలప్ప ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, అంబేడ్కర్, ఎమ్మెల్యే పరిటాల సునీత చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేశారు.

శివాలయానికి శివపార్వతుల విగ్రహాల వితరణ

శింగనమల, నవంబరు 13(ఆంధ్రజ్యోతి) : మండలకేంద్రంలోని చిన్న కాలువ శివాల యానికి ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ కుటుంబసభ్యులు శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను వితర ణ చేశారు. శింగనమల చెరువులో తెప్పోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే సోదరుడు బండారు పవన్‌సాయి, సోదరి కిన్నెరశ్రీ బుధవారం ఆలయ కమిటీ పెద్దలకు అందజేశారు. అర్చకుడు హరికృష్ణ పూజలు చేసి వారికి తీర్థప్రసాదాలు అందజేశారు.

రహదారుల సమస్యలపై వినతి

కనగానపల్లి, నవంబరు13(ఆంధ్రజ్యోతి): మండలపరిధిలోని దాదులూరులో బుధవారం తహసీల్దార్ జీవీ ప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. తన పొలానికి వేసిన కంచెను కొందరు ధ్వంసం చేశారని దాదులూరు కొట్టాలకు చెందిన చదువుల ల క్ష్మీదేవి అనే మహిళా రైతు ఫిర్యాదు చేశారు. తమ పొలం నుంచి దారి ఇవ్వాలని కొందరు అడ్డు పడుతున్నారని తెలిపారు. అదేవిధం గా కుర్లపల్లి సర్వే నంబరు 73లో ఉన్న పొ లాలకు వెళ్లేందుకు రైతులకు రహదారి చూపాలని మాజీ సర్పంచ్ రామసుబ్బయ్య, తలారి రాజప్ప, బాలునాయక్, వెంకటరాముడు తదితరులు అధికారులకు విన్న వించారు. ఆర్ఐ సరళ, వీఆర్‌ఓలు చెన్నకేశవులు, రాజప్ప, సర్వేయర్ కరుణాకర్, శరత్, పోషణ తదితరుల పాల్గొన్నారు.

పంచాయతీ అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేయాలి

● జడ్పీ సీఈఓ వెంకటసుబ్బయ్య

శింగనమల, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): గ్రామపంచాయతీల అభివృద్ధి కోసం సమగ్ర ప్రణాళికలు తయారు చేయాలని జడ్పీ సీఈఓ వెంకటసుబ్బయ్య సూచించారు. శింగనమల ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం గ్రామ సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులకు గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక పై శిక్షణ తరుగతులు నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్ల పరిషత్ సీఈఓ వెంకట సుబ్బయ్య హాజయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అన్ని వర్గాల వారిని దృష్టిలో ఉంచుకుని పంచాయతీల అభివృద్ధి ప్రణాళిక తయారు చేయాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేసే నిధులను ప్రజాప్రతినిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నిర్మలాకుమారి ఈఓపీఆర్ డీ వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ విజయమ్మ, సర్పంచ్ నాగమునెమ్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ స్మార్ట్ మీటర్ల బిగింపును ఆపాలి

నేడు మండల కార్యాలయాల వద్ద సీపీఎం ధర్నా: రాంభూపాల్

అనంతపురం కల్చరల్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : విద్యుత్ స్మార్ట్ మీటర్ల బిగింపు ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు రాంభూపాల్ బుధవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రస్తుతం చిన్న, మధ్యతరగతి వ్యాపార సంస్థలతో సహా అందరికీ స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తున్నారన్నారు.స్మార్ట్ మీటర్ల బిగింపును ఆపేయాలని డిమాండ్ చేస్తూ గురువారం జిల్లావ్యాప్తంగా అన్ని మండల కార్యాలయాల వద్ద సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టే ధర్నా కార్యక్రమాల్లో ప్రజలు, రైతులు విరివిగా పాల్గొనాలని కోరారు.

దుండగులను కఠినంగా శిక్షించాలి : ఐద్వా

అనంతపురం కల్చరల్, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): రామగిరి మండలంలోని ఓ గ్రామానికి చెందిన వృద్ధురాలిపై అత్యాచారానికి పాల్పడినవారిని కఠినంగా శిక్షించాలని ఐద్వా రాష్ట్ర కోశాధికారి సావిత్రి డిమాండ్ చేశారు. సర్వజన వైద్యశాలలో చికిత్స పొందుతున్న బాధితురాలిని కేవీపీఎస్ నాయకులతో కలిసి ఆమె బుధవారం పరామర్శించారు. ఈ నెల 9వ తేదీన రాత్రి ఇంట్లో నిద్రిస్తున్న వృద్ధురాలిపై ఓ వ్యక్తి అత్యాచారం చేశారని, నాలుగు రోజులవుతున్నా పోలీసులు అరెస్టు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్నారులు మొదలు వృద్ధుల వరకూ అత్యాచారాలు జరుగుతున్నాయని కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నల్లప్ప అన్నారు. మహిళలకు రక్షణ కల్పిస్తామని, దోషులను కఠినంగా శిక్షిస్తామని ప్రభుత్వ పెద్దలు చెబుతున్నారని, అయినా అఘాయిత్యాలు కొనసాగుతూనే ఉన్నాయని అన్నారు. బాధితురాలికి రక్షణ కల్పించాలని, ప్రభుత్వం ఆర్థికసాయం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వారి వెంట సీపీఎం నాయకులు ఇంతియాజ్, చంద్రిక, వెంకటేష్, జీవా, ఫరీద తదితరులు ఉన్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లాకు తృతీయ స్థానం

అనంతపురం క్లాక్‌టవర్, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): ఎస్‌జీఎఫ్ నెట్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లాకు తృతీయ స్థానం దక్కింది. విశాఖపట్నంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్-14 నెట్‌బాల్ పోటీల్లో జిల్లా బాలుర జట్టు ఉత్తమప్రదర్శనతో తృతీయ స్థానం సాధించింది. నెట్‌బాల్ జట్టును బుధ వారం డీఈఓ ప్రసాద్‌బాబు, ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి సుగుణమ్మ, ఏడీ నాగరాజులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోచ్ రామాంజినేయులు, పీడీలు సరిత, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి టీటీ పోటీలకు శ్రీసాయి విద్యార్థిని



అనంతపురం విద్య, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : జాతీయ స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు అశోక్‌నగర్ లోని శ్రీసాయి విద్యానికేతన్ విద్యార్థిని ఎంపికైనట్లు స్కూల్ ప్రిన్సిపాల్ పుల్లారెడ్డి, డైరెక్టర్ రామకృష్ణారెడ్డి తెలిపారు. బుధవారం 10వ తరగతి విద్యార్థిని రంగిశెట్టి మనస్వినిని ప్రత్యేకంగా అభినందించారు. మనస్విని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహించిన రాష్ట్రస్థాయి అండర్ 17 టేబుల్ టెన్నిస్ పోటీల్లో సత్తా చాటి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైందన్నారు. ఈ నెల 17వ తేదీ నుంచి 21వ వరకూ డయ్యూ అండ్ డామన్‌లో జరిగే నేషనల్ టీటీ పోటీల్లో పాల్గొంటుందన్నారు.

ఎస్టీయూ నేతలకు సీపీఐ రామకృష్ణ నివాళి

అనంతపురం విద్య, నవంబరు 13(ఆంధ్రజ్యోతి) : ఎస్టీయూ ఉద్యమ నేతలకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, ఆ పార్టీ ఇతర నాయకులు ఘనంగా నివాళి అర్పించారు. ఎస్టీ యూ సీనియర్ నాయకుడు, టీచర్ సూర్యనారాయణ, మరో నాయకుడు లక్ష్మన్న ఇటీవల మరణించారు. వారి సంతాప సభను బుధవారం నగరంలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించారు. కార్యక్రమానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, అనంతపురం జిల్లా కార్య దర్శి జాఫర్, శ్రీసత్యసాయి జిల్లా కార్యదర్శి వేమయ్యయాదవ్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ, లక్ష్మన్న చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించండి

● డీఈఓకు ఏపీటీఎఫ్ నాయకుల వినతి



డీఈఓను కలిసిన ఏపీటీఎఫ్ నాయకులు

అనంతపురం విద్య, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏపీటీఎఫ్ నాయకులు డీఈఓను కోరారు. ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి గౌనిపాతిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు మోహన్‌రెడ్డి, ఉపాధ్యాయ పత్రిక సంపాదకులు నరేష్, ఇతర నాయకులు బుధవారం డీఈఓ ప్రసాద్‌బాబును ఆయన చాంబర్‌లో కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... క్షేత్రస్థాయిలో అపార్ ఐడీ జనరేట్ కోసం ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. అదేవిధంగా జిల్లాలోని ఉపాధ్యాయ సంఘాలతో తరచూ కో- ఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించి, టీచర్ల సమస్యల పరిష్కారంలో భాగస్వాములు కా వాలని కోరారు. ఆ సంఘం నాయకులు గురురాజు, సాంబశివారెడ్డి, సూర్యనారాయణ, లక్ష్మన్న, ఎల్లప్ప, ఈశ్వరయ్య, ప్రభాకర్, మదన్ తదితరులు పాల్గొన్నారు.

●కనగానపల్లి: ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోనంకి అశోక్ కుమార్, కౌన్సిలర్ బీకే ముత్యాలప్ప, డిమాండ్ చేశారు. మామిళ్లపల్లి జడ్పీ పాఠశాలలో బుధవారం సభ్యత్వ నమోదు చేపట్టారు.

జిల్లా రైతులకు న్యాయం చేయాలి

● దాదాగాంధీ

అనంతపురం న్యూటౌన్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో జిల్లా రైతులకు పెద్దగా ఒరిగేదేమీ లేదని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు దాదాగాంధీ అన్నారు. రైతుల కోసం కేవలం రూ.4 వేల కోట్లు కేటాయించారనీ, కనీసం రూ.10 వేల కోట్లు అయినా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆయన బుధవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం లో మాట్లాడారు. ఉమ్మడి అనంతపురం జిల్లా రైతులకు న్యాయం జరిగేలా ప్రభు త్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు వాసు, క్రిష్ణ, హరి, బాషా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వాల్మీకి విగ్రహ ప్రతిష్ఠ



చెన్నేకొత్తపల్లి, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ఠను బుధవారం ఘనంగా నిర్వహించారు. వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం విగ్రహ ప్రతిష్ఠ నిర్వహించారు. మహిళలు జ్యోతులను మోసుకుని ఊరేగింపుగా వెళ్లి వాల్మీకి మహర్షికి సమర్పించారు. వివిధ గ్రామాల నుంచి వాల్మీకులు పెద్దఎత్తున తరలి వచ్చారు. మధ్యాహ్నం అన్నదానం చేశారు. సాయంత్రం గ్రామంలో వాల్మీకి మహర్షి చిత్రపటాన్ని ఊరేగించారు.



జ్యోతులు, బోనాలను మోసుకెళ్తున్న మహిళలు

నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్‌గా కడియాల కొండన్న



అనంతపురం అర్బన్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్‌గా కడియాల కొండన్నను నియమిస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. అర్బన్ నియోజకవర్గానికి చెందిన కొండన్న 1985 నుంచి టీడీపీ కార్యకర్తగా పనిచేస్తూ వస్తున్నారు. 2023 నుంచి టీడీపీ నాయీ బ్రాహ్మణ సాధికారత సమితి అర్బన్ అధ్యక్షుడిగా పనిచేస్తున్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం తన వంతు కృషి చేశారు. ఈ నేపథ్యంలోనే తనకు డైరెక్టర్ పదవి అప్పగించినందుకు సీఎం చంద్రబాబు, మంత్రి నారాలోకేశ్, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఇతర ప్రజాప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ పదవితో తనపై మరింత బాధ్యత పెరిగిందని, ఎమ్మెల్యే సూచనల మేరకు పార్టీ బలోపేతానికి మరింతగా కృషి చేస్తానన్నారు.

మరో డైరెక్టర్‌గా ఎం. ఆదినారాయణ...



శింగనమల, నవంబరు 13(ఆంధ్రజ్యోతి) : నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్‌గా శింగనమలకు చెందిన మంగళ ఆదినారాయణ బుధవారం నియమితులయ్యారు. టీడీపీలో కీలక నాయ కుడిగా పనిచేస్తున్నాడు. తెలుగుయవత ఉమ్మడి అనంతపురం జిల్లా కార్యదర్శిగా, తిరుపతి ఉప ఎన్నికల పరిశీలికుడిగా, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశాడు. ఈ సందర్భంగా ఆదినారాయణ మాట్లాడుతూ... టీడీపీలో కష్ట పడే వారికి న్యాయం జరుగుతుందనే మాట నిజమైందన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన తనకు ఈ పదవి ఇవ్వడం సంతోషకరమన్నారు. ఇందుకు సహకరించిన ఎమ్మెల్యేలు బండారు శ్రావణిశ్రీ, ఎంఎస్ రాజు, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ద్విసభ్యకమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు ముం టిమడుగు కేశవరెడ్డి, తెలుగుయవత రాష్ట్ర అధికారప్రతినిధి డందు శ్రీని వాసులు రాష్ట్ర టీడీపీ కార్యనిర్వహణ కార్యదర్శి రామలింగారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు

రజక కార్పొరేషన్ డైరెక్టర్‌గా పరమేశ్వరన్



అనంతపురం అర్బన్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : రజక కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్లుగా అర్బన్ నియోజకవర్గానికి చెందిన ఇద్దరికి చోటు దక్కింది. అందులో టీడీపీ నాయకుడు పరమేశ్వరన్‌కు అవకాశం కల్పించారు. ఆయన గత 25 సంవత్సరాలుగా టీడీపీలో కొనసాగుతున్నారు. గతంలో బీసీ సెల్ రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా పనిచేశారు. 2004, 2009 సార్వత్రిక ఎన్నికల్లో బద్వేలు, రాయచోటి, రైల్వే కోడూరు, డోన్, పత్తికొండ నియోజకవర్గాల పరిశీలకుడిగా పనిచేశారు. రజక సాధికార కమిటీ రాయలసీమ ఇన్‌చార్జిగా పనిచేస్తున్నారు. తాజాగా రజక కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్‌గా అవకాశం దక్కింది. తనకుపదవి అప్పగించినందుకు సీఎం చంద్రబాబు, మంత్రి నారాలోకేశ్, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే బీజేపీ తరపున అనంతపురం అర్బన్‌కు చెందిన బీజేపీ నాయకుడు రామాంజినేయులుకు రజక కార్పొరేషన్ డైరెక్టర్‌గా అవకాశం కల్పించారు.





క్లుప్తంగా..

సజావుగా మండల సర్వసభ్య సమావేశం

గుంతకల్లుటౌన్, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ మాధవి అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం సజావుగా సాగింది. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సర్పంచులు, ఎంపీటీసీలు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం వివిధ శాఖలకు చెందిన అధికారులు గ్రామ ప్రగతి చదివి వినిపించారు. సమావేశంలో డీఎల్‌డీఓ విజయలక్ష్మి, ఎంపీడీఓ శ్రీకాంత్‌చౌదరి, తహసీల్దారు రమాదేవి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కార్యకర్తల సంక్షేమమే టీడీపీ ధ్యేయం

పామిడి, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): కార్యకర్తల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ధ్యేయమని మున్సిపల్ మాజీ చైర్మన్ గౌస్‌పీరా పేర్కొన్నారు. పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి 10వ వార్డులో బుధవారం టీడీపీ సభ్యత్వ నమోదును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏ పార్టీలోనూ లేని విధంగా టీడీపీలో మాత్రమే కార్యకర్తలకు బీమా ఉందన్నారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు బొమ్మా మోహన్‌కృష్ణ, నాయకులు హమాలీ గోపాల్, మహమ్మద్‌రఫీ, సుంకప్ప, రామాంజనేయులు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పేదలందరికీ ఇళ్లు మంజూరు చేయాలి

పామిడి, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): పేదలందరికీ ఇళ్లు మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్, రాష్ట్ర కార్యదర్శి బి. కేశవరెడ్డి డిమాండ్ చేశారు. సీపీఐ ఆధ్వర్యంలో ఈనెల 18న గ్రామ, వార్డు సచివాలయాల ముందు పేదలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని ఆందోళన చేపడుతున్నట్లు వారు తెలిపారు. సీపీఐ గుంతకల్లు నియోజకవర్గ సహాయ కార్యదర్శి కె.రహీం ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని వీకే ఆదినారాయణరెడ్డి కాలనీలో పర్యటించారు. కార్యక్రమంలో నాయకులు సూర్యనారాయణ, ఓంకార్, చౌడప్ప, ఈశ్వరయ్య పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

విడపనకల్లు, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): మండలంలోని వి.కొత్తకోట ఎంపీపీఎస్‌డబ్ల్యూ పాఠశాలకు చెందిన 65 మంది విద్యార్థులకు ఉచితంగా నోట్‌బుక్స్, పెన్నులను బుధవారం పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన సింగిడి నెట్టికల్లు, లక్షీదేవి జ్ఞాపకార్థం 65 మంది విద్యార్థులకు ఉచిత నోట్‌బుక్స్‌ను అందించినట్లు హెచ్‌ఎం రామన్న తెలిపారు. కార్యక్రమంలో సింగాడి మధుబాబు, సాకే రంగప్ప, శోభారాణి, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

డ్వాక్రా మహిళల ధర్నా

గుత్తి, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద బీసీ కాలనీకి చెందిన వనిత మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలు బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్, మెప్మా అధికారులతో వాగ్వాదానికి దిగారు. సభ్యత్వం లేని మహిళకు ఆర్పీగా ఎలా నియమిస్తారని ప్రశ్నించారు. డ్వాక్రా మహిళలు మాట్లాడుతూ ఇదివరకే తాము సమావేశం నిర్వహించుకుని పద్మావతి అనే మహిళను ఆర్పీగా ఎన్నుకున్నామన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు.

క్షయ వ్యాధిపై అవగాహన కల్పించండి

తాడిపత్రి, నవంబరు13(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నేషనల్ టీబీ ఎలిమినేషన్ ప్రోగ్రాం అధికారులు బుధవారం ఆసుపత్రిలో పర్యటించారు. ఈ సందర్భంగా డాక్టర్ సతీష్, నీరద, సందీప్ మాట్లాడుతూ టీబీకి సంబంధించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. టీబీకి సంబంధించి అవగాహన లేకపోవడంతోనే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, చైతన్యం తేవాలని సూచించారు.

ఐదు షాపుల్లో చోరీ

తాడిపత్రి, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని యల్లనూరు రోడ్డులో బుధవారం తెల్లవారుజామున ఫర్టిలైజర్ గోడౌన్, ఎలక్ట్రికల్‌షాపు, రెండు బార్బర్‌షాపులు, మీసేవ కేంద్రంలో చోరీకి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. ఎలక్ట్రికల్ షాపులో దాదాపు రూ.20వేలు నగదు ఎత్తుకెళ్లారని బాధితుడు రాంమోహన్‌రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. మిగిలిన షాపులను పగలగొట్టారు గానీ ఎలాంటి చోరీ జరగలేదు.

చర్చి శత వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహిస్తాం

గుత్తి, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని సీఎస్‌ఐ టౌన్ చర్చి శత వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు చర్చి కార్యదర్శి సురేంద్రబాబు, ఎడ్యుకేషన్ బోర్డు కార్యదర్శి రసెల్ కిరణ్, డివిజనల్ కార్యదర్శి విజయ్‌కుమార్ పేర్కొన్నారు. స్థానిక సీఎస్‌ఐ చర్చి ఆవరణంలో బుధవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాయలసీమలోనే ఇది ప్రాధాన్యత కలిగిన చర్చి అన్నారు. 1924లో ఈ చర్చిని నిర్మించారన్నారు. చర్చి నిర్మించి వంద సంవత్సరాల సందర్భంగా శత వార్షికోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈనెల 15నుంచి 17 వరకు వేడుకలను నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో సంస్థ కోశాధికారి మనోరంజిత, పీఆర్వో దయానంద్, జోసఫ్, తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

పెద్దపప్పూరు, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ రామకృష్ణుడు హెచ్చరించారు. మండలంలోని ముచ్చుకోట గ్రామంలో బుధవారం ఆయన గ్రామసభ నిర్వహించారు. ఎక్కడైనా పేకాట, మట్కా నిర్వహిస్తే సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఆయనతోపాటు పెద్దపప్పూరు ఎస్‌ఐ నాగేంద్రప్రసాద్, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోండి

బొమ్మనహాళ్, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): మండలంలోని దర్గా హోన్నూరు దర్గా ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఎస్‌ఐ నభిరసూల్ తెలిపారు. ఈ నెల 18 నుంచి 21 వరకు ఉత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో ఆయన బుధవారం గ్రామంలోని దర్గాను సందర్శించారు. వాహనాల ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించారు. గ్రామస్థులతో మాట్లాడుతు దర్గా ఉత్సవాలు శాంతి యుతంగా జరుపుకోవాలన్నారు. దర్గా దర్శనం కోసం ఆంధ్ర, కర్ణాటక ప్రాంతల నుంచి వేలాది మంది భక్తులు వస్తారని, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని కమిటీ సభ్యులకు సూచించారు.

పాఠశాలకు కంప్యూటర్ వితరణ

బెళుగుప్ప, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు బడి రుణం తీర్చుకుందామంటూ ముందుకొచ్చారు. ఈ పాఠశాలలో 1995-96 బ్యాచ్ విద్యార్థులు బుధవారం తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధి చెందాలన్న ఉద్దేశ్యంతో రూ. 60 వేలు విలువ జేసే కంప్యూటర్‌ను ఎంఈవో మల్లారెడ్డి, హెచ్ఎం వెంకటప్రసాద్‌కు అందజేశారు. పూర్వ విద్యార్థులు చదువుకున్న పాఠశాల అభివృద్ధికి కృషి చేయడం హర్షణీయమంటూ ఎంఈవో అభినందించారు. కార్యక్రమంలో పీడీ రాజశేఖర్, ఉపాధ్యాయులు శంకర్‌రెడ్డి, సలీమ్ పాల్గొన్నారు.

నిందితుల అరెస్ట్

పెద్దవడుగూరు, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): మండలంలోని కిష్టిపాడు గ్రామంలో మంగళవారం నరసింహ అనే వ్యక్తి మీద దాడి ఘటన పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ మేరకు బుధవారం కిష్టిపాడు గ్రామంలో నిందితులు పెద్ద ఓబులేసు, చిన్న ఓబులేసు, ఓబయ్య, ఓబుళపతి, మధు, రాగూర్ అనే వ్యక్తులను అరెస్ట్‌చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్‌ఐ అంజనేయులు తెలిపారు.

ఇళ్ల నిర్మాణంలో మోసం

● కాంట్రాక్టర్ తీరుపై ఆగ్రహం ● అధికారులను నిలదీసిన లబ్ధిదారులు ● అదనపు సొమ్మును వెనక్కు ఇప్పిస్తాం : పీడీ

యాడికి, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): వైసీపీ ప్రభుత్వ హయాంలో థర్డ్ ఆప్షన్ కింద చేపట్టిన ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేయకుండా మోసం చేశారని హౌసింగ్ అధికారులను లబ్ధిదారులు నిలదీశారు. యాడికిలోని పిన్నేపల్లి జగనన్న లేఔట్‌లో ఇళ్ల నిర్మాణాలు పూర్తికాకపోవడంపై బుధవారం హౌసింగ్ పీడీ శైలజ లబ్ధిదారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ జగనన్న హౌసింగ్ స్కీంలో తామంతా థర్డ్ ఆప్షన్ కింద ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. ఇందుకు అదనంగా రూ.35వేలు చెల్లించాలని అధికారులు కోరితే ఆ డబ్బులు చెల్లించామని తెలిపారు. 66 మంది లబ్ధిదారులు అదనపు డబ్బులను చెల్లిస్తే కాంట్రాక్టర్ 19 మంది ఇళ్లు మాత్రమే పూర్తిచేశాడని తెలిపారు. మిగిలిన 47మంది లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణాలు వివిధ దశల్లో ఆగిపోయాయని, ఏమాత్రం ముందుకు సాగలేదని తెలిపారు. ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేయకుండా ఎప్పటికప్పుడు కాంట్రాక్టర్ మభ్యపెడుతూ వచ్చాడని మండిపడ్డారు. హౌసింగ్ అధికారులు దృష్టికి తీసుకువెళ్లామని, కాంట్రాక్టర్‌పై ఫిర్యాదు చేయడానికి పోలీస్‌స్టేషన్‌కు కూడా వెళ్లామని తెలిపారు. జిల్లా కేంద్రంలోని హౌసింగ్ పీడీ కార్యాలయానికి వచ్చి సమస్యను విన్నవించినా పరిష్కరించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన థర్డ్ ఆప్షన్ కింద ఒక్క ఇంటి నిర్మాణాన్ని కూడా పూర్తిచేయలేదని తెలిపారు. కాంట్రాక్టర్ చేపట్టిన ఇళ్ల నిర్మాణాలన్నీ నాసిరకంగా ఉన్నాయన్నారు. కొన్ని ఇళ్లపైకప్పులు కూలడానికి సిద్ధంగా ఉన్నాయని, మరికొన్ని ఇంటిగోడలు నెర్రెలు చీలాయని తెలిపారు. గత ప్రభుత్వాన్ని, అప్పటి అధికారులను నమ్మి తాము మోసపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్‌కు తాము అదనంగా చెల్లించిన రూ.35వేలు వెనక్కి ఇప్పించాలన్నారు. సమావేశంలో హౌసింగ్ ఈఈ మధుసూదన్‌రెడ్డి, డీఈ షాషావలి, ఏఈ లోకేష్, గతంలో పనిచేసిన హౌసింగ్ ఏఈ ప్రశాంత్‌కుమార్, రీసర్వే డిప్యూటి తహసీల్దార్ రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



అధికారులను ప్రశ్నిస్తున్న లబ్ధిదారుడు

నాణ్యతపై హౌసింగ్ పీడీ ఆగ్రహం

ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నప్పుడు నాణ్యతను పర్యవేక్షించాల్సిన ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఏమి చేస్తున్నారని హౌసింగ్ పీడీ శైలజ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లను సమావేశం వద్దకు పిలిపించి తీవ్రస్థాయిలో మందలించారు. నాణ్యత లోపానికి ఇప్పుడు ఎవరు బాధ్యత వహిస్తారని ఆమె ప్రశ్నించారు. కాంట్రాక్టర్‌కు సంబంధించిన వర్కర్లు తమ ఆదేశాలను బేఖాతరు చేశారని, ఇదే విషయాన్ని అధికారులకు తెలియజేశామని ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తెలిపారు.

అదనపు సొమ్ము వెనక్కి ఇప్పించేలా చర్యలు

థర్డ్‌ఆప్షన్‌లో భాగంగా ఇళ్ల నిర్మాణానికి లబ్ధిదారులు అదనంగా చెల్లించిన రూ.35వేలు వెనక్కి ఇచ్చేలా హౌసింగ్ అధికారులు కాంట్రాక్టర్‌తో మాట్లాడారు. నిర్మాణాలు పూర్తికాని 47మంది లబ్ధిదారులకు వారు చెల్లించిన అదనపు డబ్బులను రెండురోజుల్లో వెనక్కి ఇచ్చేలా అధికారులు చర్చలు జరిపారు. కాంట్రాక్టర్ అంగీకరించడంతో లబ్ధిదారులు శాంతించారు.

సబ్ జైలు తనిఖీ



ఖైదీలతో మాట్లాడుతున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శివప్రసాద్ యాదవ్

కళ్యాణదుర్గంరూరల్, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని సబ్ జైలును జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ కోర్టు న్యాయాధికారి శివప్రసాద్ యాదవ్ బుధవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్‌జైలు నందు బ్యారెక్‌లు, టాయిలెట్లు, వంటగది, స్టోర్‌రూమ్, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఖైదీలతో సమావేశం ఏర్పాటు చేసి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. జైల్లో వారికి కల్పిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు. కార్యక్రమంలో లాయర్ తిమ్మప్ప, పీఎల్వీ అనిత, కోర్టు సిబ్బంది భవ్య, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆంజనేయస్వామి రథోత్సవం

రాయదుర్గంరూరల్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని 74 ఉడేగోళం గ్రామంలో బుధవా రం బుధవారం ఆంజనేయస్వామి రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్వామివారికి ఉదయాన్నే పంచామృత అభిషేకం, కుంకుమార్చన, పుష్పాలంకరణ, వస్త్రాలంకరణ తదితర పూజలు నిర్వహించారు. కార్తీక మాసంలో భాగంగా సాయంత్రం వేళలో రథంపై ఆంజనేయస్వామి ప్రతిమను ప్రతిష్ఠించి నందికోళ్లు, యువకుల నృత్యాలతో ఊరేగింపును నిర్వహించారు.



రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

కబడ్డీని ప్రోత్సహించాలి

గుంతకల్లు, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): కబడ్డీ క్రీడలో రాణించి స్పోర్ట్స్ కోటా కింద ఉద్యోగాలు పొందినవారు కబడ్డీ ఆటకు దన్నుగా నిలవాల్సిన అవసరం ఉందని ఏపీ కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర సీఈఓ వీర లంకయ్య పేర్కొన్నారు. బుధవారం రాత్రి స్థానిక రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో కబడ్డీ క్రీడాకారుల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వీరలంకయ్య మాట్లాడుతూ కబడ్డీ క్రీడకు ప్రోత్సాహం కరువైందని, మాజీ క్రీడాకారులు, ప్రోత్సాహం అందించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ జిల్లా మాజీ అధ్యక్షుడు ఆర్. హరిహరనాథ్, అంతర్జాతీయ కబడ్డీ ఆటగాడు, సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఎ.విశ్వనాథ్ చౌదరి పాల్గొన్నారు.

వార్డుల్లో సమస్యల పరిష్కారమే ధ్యేయం

గుంతకల్లు, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): మురికివాడల్లో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించడానికి ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కార్యాచరణను రూపొందించినట్లు టీడీపీ నాయకుడు గుమ్మనూరు నారాయణ స్వామి పేర్కొన్నారు. బుధవారం ఉదయం పట్టణంలోని ఒకటో వార్డులోని బార్బర్స్ కాలనీలో టీడీపీ నాయకులు, మున్సిపల్ అధికారులు పర్యటించారు. ఈ సందర్భంగా వార్డులో డ్రైనేజీ, రోడ్డు, తాగునీటి సమస్య ఉన్న ప్రాంతాలను గుర్తించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నయీం అహ్మద్, టీడీపీ నాయకులు ఆనంద్, బీఎస్ కృష్ణారెడ్డి, ప్రతాప్‌నాయుడు, మస్తానప్ప, ప్రభాకర్, మహమ్మద్ ఖాజా, అధికారులు పాల్గొన్నారు.



ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠ

బెళుగుప్ప, నవంబరు 13(ఆంధ్ర జ్యోతి): మండల కేంద్రంలోని వరసిద్ధి వినాయకుడి ఆలయం వద్ద బుధవారం ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠ నిర్వహించారు. మూడు రోజులుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేరళస్వామి బ్రహ్మశ్రీ శ్రీరంగం సరున్మోహన తంత్రి వేద మంత్రోచ్చారణలతో పాటు హోమాలు జరిపారు. చివరి రోజు ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన నిర్వహించారు. మహామంగళహారతితో పూజలు ముగిశాయి. ఈ సందర్భంగా భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. అనంతరం అన్నదాన వితరణ నిర్వహించారు.



ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠిస్తున్న దృశ్యం

ఆయకట్టుకు నీరు ఇప్పించండి: ఎమ్మెల్యే



మంత్రి నిమ్మల రామానాయుడుతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అశ్మిత్‌రెడ్డి

తాడిపత్రి, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): తాడిపత్రి కెనాల్ బ్రాంచ్ చివరి ఆయకట్టు వరకు నీరు ఇప్పించాలని స్థానిక ఎమ్మెల్యే జేసీ అశ్మిత్‌రెడ్డి నీటిపారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడును కోరారు. అమరావతిలోని సాగునీటిపారుదల శాఖ కార్యాలయంలో బుధవారం మంత్రిని కలిసి తాడిపత్రి హెచ్చెల్సీ ఆయకట్టుకు గత కొంతకాలంగా నీరు పూర్తిగా రావడం లేదని వివరించారు. వాటితోపాటు శింగనమల నియోజకవర్గంలోని పుట్లూరు చెరువు, కోమటికుంట్ల చెరువుకు నీరు వచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. హెచ్చెల్సీ ఆయకట్టు కూడా దాదాపు 10వేల ఎకరాలు భూములు ఉన్నాయని, వాటికి నీరు పుష్కలంగా వస్తే పంటలు పండించుకొని రైతులు ఆనందంగా ఉంటారని వివరించారు. ప్రస్తుతం సాగునీరు రాకపోవడంతో చాలా ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. పెండేకల్లు రిజర్వాయర్ దిగువన ఉన్న కాలువను త్వరితగతిన పూర్తిచేసేవిధంగా చూడాలని కోరారు. పెద్దపప్పూరు మండలంలోని పెండేకల్లు నుంచి తాడిపత్రి మండలం బోడాయిపల్లి వరకు సాగునీరు అందించవచ్చునని వివరించారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు.

సీఎంను కలిసిన ఆర్టీసీ కడప రీజియన్ చైర్మన్

గుమ్మఘట్ట, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): ఏపీఎస్‌ఆర్టీసీ కడప రీజియన్ చైర్మన్ పూలనాగరాజు బుధవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో పాటు ఉన్నత విద్యాశాఖ మంత్రి నారాలోకేష్‌లను అమరావతిలో కలిశారు. తన శ్రమను గుర్తించి రీజియన్ చైర్మన్‌గా అవకాశం కల్పించినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు. తనపై ఎంతో నమ్మకాన్ని వుంచి అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి ఆర్టీసీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.



సీఎంను కలిసిన పూలనాగరాజు

నూతన ఎస్‌ఐకి సన్మానం

ఉరవకొండ, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): వజ్రకరూరు నూతన ఎస్‌ఐగా బాధ్యతలు స్వీకరించిన నాగస్వామిని టీడీపీ నాయకులు బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. స్థానిక స్టేషన్‌లో ఎస్‌ఐను శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు. శాంతి భద్రతలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎస్‌ఐను కోరారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కడమలకుంట ప్రభాకర్, బాలకృష్ణ, జానీ పాల్గొన్నారు.



ఎస్‌ఐని సన్మానిస్తున్న టీడీపీ నాయకులు

కసాపురంలో ప్రత్యేక పూజలు

గుంతకల్లు, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): కసాపురంలోని నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానంలో బుధవారం సాయంత్రం క్షీరాబ్ధి ద్వాదశి (తులసెమ్మ పండగ)ను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయంలో సీతారాముల విగ్రహాలకు తులసీ దళాలతో అర్చన చేశారు. కార్యక్రమంలో వేదపండితుడు రామకృష్ణావధాని, అర్చకులు పాల్గొన్నారు.



తులసీ అర్చన చేస్తున్న వేదపండితులు

ఘనంగా విగ్రహాల ప్రతిష్ఠ

విడపనకల్లు, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని భోగలింగేశ్వర స్వామి దేవాలయంలో మూడు రోజులుగా విగ్రహాలు ప్రతిష్ఠ కార్యక్రమాలు నిర్వహించారు. బుధవారం ఉదయం ప్రాతఃకాల పూజ నూతన విగ్రహాలకు అభిషేకాలు నిర్వహించారు. విగ్రహాల ప్రతిష్ఠ అనంతరం భోగేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో టీడీపీ నాయకుడు బండి పాపారాయుడు అధ్వర్యంలో అన్నదానం నిరహించారు. కార్యక్రమంలో శ్రీశైల క్షేత్రం వీరశైవ గురుకుల సంస్థాపకుడు చంద్రశేఖర శివాచార్య మహాస్వాముల శిష్య బృందం, వీరశైవ గురుకుల వ్యవస్థాపకుడు మల్లికార్జున స్వామి, ఆలయ అర్చకులు ఈశ్వరయ్యస్వామి, తేజాస్వామి, వేదపండితులు పాల్గొన్నారు.

జాబ్ మేళాలో 32 మందికి ఉద్యోగాలు

రాయదుర్గంరూరల్, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో బుధవారం జాబ్‌మేళా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు తెలిపారు. రాష్ట్రంలోని వినూత్న ఫర్టిలైజర్ ఐఎల్‌ఎఫ్‌తో పాటు నాలా కంపెనీ ప్రతినిధులు కళాశాలకు వచ్చి నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. జాబ్ మేళా కార్యక్రమానికి 60 మంది అభ్యర్థులు హాజరుకాగా అందులో 32 మంది వివిధ ఉద్యోగాలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం



కార్యక్రమంలో పాల్గొన్న క్లబ్ సభ్యులు

గుంతకల్లుటౌన్, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పొట్టిశ్రీరాముల మున్సిపల్ పాఠశాలలో బుధవారం ఐసీఐ ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ ఫౌండేషన్ అధ్యక్షుడు గంప నాగేశ్వర్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఐసీఐ ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ పట్టణ అధ్యక్షురాలు డాక్టర్ హిమబిందు, కార్యదర్శి సురేష్, కోశాధికారి ప్రశాంతి, సభ్యుడు రాంబాబు, కౌన్సిలర్ ఆంజనేయులు, హెచ్‌ఎం కాశీనాథ్ పాల్గొన్నారు.

